

STAY UPDATED IN REAL-TIME WITH OUR WHATSAPP CHANNEL



GST NO: 36ACPPF9587L2ZM
TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం – ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 158 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 శనివారం 06 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్




1959 - 2024
దివంగత షఫీఉల్లా ఖాన్
మాజీ మేనేజింగ్ ఎడిటర్



## నేటి నిమజ్జనానికి
# భారీగా ఏర్పాట్లు

ట్యాంక్ బండ్ పరిసరాల్లో భారీగా బందోబస్తు
విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు
ఉదయం ఆరు నుంచి నిమజ్జనం ప్రారంభం
ప్రధాన రూట్లలో ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగింపు
చివరి రోజు ఖైరతాబాద్‌కు పోటెత్తిన జనం

**హైదరాబాద్,సెప్టెంబర్5(సమయజ్యోతి):**

వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పక్కాగా ఏర్పాట్లు చేపట్టారు. ట్యాం బండ్ పరిసరాల్లో క్రేన్లు సిద్దంగా ఉన్నాయి. పోలీసులు బందోబస్తు కోసం రంగంలోకి దిగారు.శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 10 గంటల వరకు హైదరాబాద్‌లో నిమజ్జన కార్యక్రమం జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. నగరవాసులు.. పోలీసులకు సహకరించి, ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు.

మిగతా 2 లో

## జిఎస్టీ పరిధిలోకి పెట్రోల్, డీజిల్‌లను
# తీసుకు రాలేం

-ఏకరూప పన్ను విధానం మనదేశంలో అసాధ్యం
-కేంద్ర అర్ధికమంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి

**న్యూఢిల్లీ,సెప్టెంబర్5(సమయజ్యోతి):**

మన దేశ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితమైనదని, ఇలాంటి సమయంలో ఒకే పన్ను విధానాన్ని తీసుకురావడం అసాధ్యమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు. వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) స్వరూపంలో కేంద్రం తీసుకొచ్చిన సంస్కరణలపై ఆమె మాట్లాడారు.



2 లో

# 60కోట్ల మోసం కేసు
## శిల్పాశెట్టి దంపతులకు లుకౌట్ నోటీసులు

**ముంబై,సెప్టెంబర్5(సమయజ్యోతి):**



బాలీవుడ్ నటి శిల్పా శెట్టి , ఆమె భర్త, వ్యాపారవేత్త రాజ్ కుంద్రా దంపతుల కు మరోషాక్ తగిలింది. రూ.60 కోట్ల మోసం కేసులో ఈ స్టార్ కపుల్స్‌పై లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి. పెట్టుబడి పేరుతో భారీ మొత్తంలో మోసం చేశారని శిల్పా శెట్టి దంపతులపై ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ముంబైకి చెందిన వ్యాపారి, లోటస్ క్యాపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ డైరెక్టర్ దీపక్ కొఠారీ చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. బాలీవుడ్ నటి శిల్పాశెట్టి, రాజ్‌కుంద్రా దంపతులపై ముంబయి పోలీసులు లుకౌట్ సర్క్యులర్ జారీ చేసారు. ఓ వాణిజ్య ఒప్పందంతో ముడిపడి ఉన్న వ్యవహారంలో ముంబయికి చెందిన వ్యాపారవేత్తను రూ.60 కోట్ల మేర మోసం చేశారన్న అభియోగాలతో ఈ జంటపై గతంలో కేసు నమోదైన విషయం తెలిసిందే. ఆర్థిక నేరాల విభాగ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం పోలీసులు ప్రస్తుతం ఈ జంట ట్రావెల్ లాగ్‌లను పరిశీలిస్తున్నట్లు– పేర్కొన్నారు. ఆ సంస్థ ఆడిటర్‌ను సైతం విచారించినట్లు– సమాచారం.

## భారత్‌తో సంబంధాలు
# దిగజారాయి
## ట్రూత్‌లో ట్రంప్ వెల్లడి

**న్యూఢిల్లీ,సెప్టెంబర్5(సమయజ్యోతి):**



భారత్– అమెరికా సంబంధాలపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు దిగజారాయనే భావంలో మాట్లాడారు. తాము భారత్, రష్యాలకు దూరమైనట్లే అని వ్యాఖ్యానించారు. షాంఘై సహకార సంస్థ సదస్సులో మోదీ, పుతిన్, జిన్‌పింగ్‌లు కలిసి ఉన్న ఫొటోను షేర్ చేసిన ట్రంప్.. ఆ మూడు దేశాలకు ఉజ్వల భవిష్యత్తు కలిగి ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. భారత్, రష్యాలను చైనాకు కోల్పోయినట్లు– కనిపిస్తోంది. ఆ మూడు దేశాలకు ఉజ్వల, సుసంపన్నమైన భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నానని ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో వ్యంగ్యంగా పోస్టు పెట్టారు. ప్రతీకార సుంకాలతో ప్రపంచ దేశాలపై ట్రంప్ విరుచుకుపడుతున్న వేళ.. తియాన్‌జిన్ వేదికగా జరిగిన ఎస్‌సీవో సదస్సులో రష్యా, చైనా, భారత్ అధినేతలు ఒకే వేదికపై కనిపించారు. అంతర్జాతీయంగా ఎదురవుతున్న సవాళ్లపై చర్చించిన వీరు.. తామంతా ఏకతాటిపై ఉన్నట్లు– సంకేతాలిచ్చారు. వీరి సమావేశంపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరిగింది. ట్రంప్ తీరువల్లే ఆ మూడు దేశాలు ఒక్కటయ్యాయనే వాదన కూడా అమెరికాలో వినిపించింది. ఈ నేపథ్యంలో మిత్ర దేశంగా ఉన్న భారత్ దూరమైనట్లు– ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## ప్రపంచ దేశాలతో విద్యలో తెలంగాణ
# పోటీ పడాలి



-తెలంగాణకు నూతన విద్యావిధానం కావాలి
-ఎన్నో సంస్కరణలు తీసుకుని రావాలి
-కేజ్రీవాల్ సంస్కరణ వల్లనే మూడోమారు సిఎం అయ్యారు
-గత పాలకులు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేశారు
-గురుపూజోత్సవ కార్యక్రమంలో సిఎం రేవంత్

2లో.

# జీఎస్టీ సంస్కరణలతో రూ.3,700 కోట్ల నష్టం

## ఎస్‌బిఐ నివేదికలో అంచనా

న్యూఢిల్లీ,సెప్టెంబర్5(సమయజ్యోతి):

వస్తు సేవల పన్ను జీఎస్టీ రేట్ల తగ్గింపుతో ప్రభుత్వం రూ.3,700 కోట్ల ఆదాయం కోల్పోయే అవకాశం ఉందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్‌బీఐ తాజా నివేదికలో తెలిపింది. జీఎస్టీ రేట్ల సవరణల వార్షిక ప్రభావాన్ని ప్రభుత్వం రూ.48 వేల కోట్లుగా అంచనా వేసినట్లు- రిపోర్ట్‌లో పేర్కొంది. వినియోగం, వృద్ధి పెరగడంతో నష్టం రూ.3,700 కోట్లకు పరిమితమవుతుందని, ఇది ఆర్థిక లోటుపై ఎటువంటి ప్రభావం చూపదని తెలిపింది. ఈనెల 3న జరిగిన జీఎస్టీ కౌన్సిల్ 56వ సమావేశంలో ప్రస్తుతం అమలులో ఉన్న నాలుగు శ్లాబుల స్థానంలో రెండు శ్లాబుల విధానం తీసుకొచ్చారు. జీఎస్టీలో 12, 28 శాతం విభాగాలు తొలగించారు. విలాస వస్తువులపై 40 శాతం పన్ను విధించాలని నిర్ణయించారు.జీఎస్టీ రేట్ల సవరణలతో బ్యాంకింగ్ రంగానికి వ్యయం తగ్గి, సానుకూల ప్రభావం ఉంటుందని రిపోర్ట్ పేర్కొంది. సవరణకు ముందు జీఎస్టీ రేట్లు- ఐదు శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతంగా ఉండేవి. దాదాపు 295 వస్తువుల జీఎస్టీ రేట్లు- 12 శాతం నుండి 5 శాతం లేదా సున్నాకు తగ్గడంతో ఆ విభాగంలో రి-టైల్ ద్రవ్యోల్బణం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 25-30 బేసిస్ పాయింట్లు- తగ్గొచ్చని రిపోర్ట్ అంచనా. మొత్తం మీద రిటైల్ ద్రవ్యోల్బణం 2026-27 నాటికి 65-75 బేసిస్ పాయింట్లు- క్షీణించవచ్చని పేర్కొంది.

# వివాదంగా కేరళ కాంగ్రెస్ పోస్ట్

## బీఆర్‌ను అవమానించడమేనంటూ

## బిజెపి మండిపాటు

పాట్నా,సెప్టెంబర్5(సమయజ్యోతి):

సిగరెట్, పొగాకు, బీడీలపై కేంద్రం నిర్ణయించిన జీఎస్టీలను విమర్శిస్తూ.. కేరళ కాంగ్రెస్ పెట్టిన పోస్టు వివాదానికి దారి తీసింది. బీడీ, బిహార్ 'బి'తోనే మొదలవుతాయని పేర్కొనడంపై భాజపా మండిపడుతోంది. అసలేం జరిగిందంటే.. కేంద్రం జీఎస్టీ శ్లాబుల్లో మార్పులు తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా సిగరెట్, పొగాకుపై ఉన్న 28 శాతం పన్నును 40 శాతానికి పెంచింది. బీడీలపై 28 శాతం పన్నును 18 శాతానికి తగ్గించింది. దీన్ని విమర్శిస్తూ.. కేరళ కాంగ్రెస్ ఓ పోస్టు పెట్టింది. 'బీడీ, బిహార్ బి తోనే మొదలవుతాయి. వాటిని ఇకపై పాపంగా పరిగణించాల్సిన అవసరం లేదని పేర్కొంది. ఆ తర్వాత ఈ పోస్టును డిలీట్ చేసింది. ఈ క్రమంలోనే ఇది వైరల్‌గా మారగా.. భాజపా నేతలు దీనిపై భగ్గుమంటు-న్నారు. ఇది బిహార్ ప్రజలను అవమానించడమేనని మండిపడతున్నారు. బిహార్ ఉపముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి ఈ పోస్టుపై ఎక్స్‌లో స్పందించారు. 'మొదట ప్రధాని మోదీ, ఆయన దివంగత తల్లిని లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ అవమానించింది. ఇప్పుడు మొత్తం బిహార్‌కే అవమానం జరిగింది. ఇది కాంగ్రెస్ నిజమైన లక్షణం అని అన్నారు. భాజపా అధికార ప్రతినిధి షెహబాజ్ పునావాలా కూడా ఇదే వ్యాఖ్యలు చేశారు. ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ దీన్ని ఆమోదిస్తారా అని ఆయన ప్రశ్నించారు. ఈ పోస్టుపై జేడీయూ నాయకుడు సంజయ్ కుమార్ స్పందిస్తూ.. 'బి అంటే బీడీ మాత్రమే కాదు.. బుద్ధి కూడా.. అది కాంగ్రెస్‌కు లేదు' అని తీవ్ర విమర్శలు చేశారు. బిహార్‌కు ఏదైనా మంచి జరుగుతుందంటే.. అది ఆ పార్టీని చిరాకు పెడుతుందని వ్యాఖ్యానించారు. ఈ పోస్టుపై కాంగ్రెస్ ఇప్పటివరకు స్పందించలేదు.

# ఖైరతాబాద్ గణపతికి రేవంత్ ప్రత్యేక పూజలు

## 71 ఏళ్లుగా ఉత్సవాల నిర్వహణపై అభినందనలు

హైదరాబాద్,సెప్టెంబర్5(సమయజ్యోతి):



ఖైరతాబాద్ మహాగణపతిని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. స్వామివారికి సీఎం ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. 71ఏళ్ల క్రితం గణేశ్ ఉత్సవ సమితి ఒకే ఒక్క అడుగు గణేశుడిని ప్రతిష్ఠించుకుని ఉత్సవాలను ప్రారంభించింది. దేశంలోనే గణేశ్ ఉత్సవాలకు ఖైరతాబాద్ ప్రసిద్ధి చెందింది. ఒక్కసారి నిర్వహణే కష్టమైన ఈరోజుల్లో ఎన్ని ఇబ్బందులు వచ్చినా వాటిని తట్టు-కుంటూ ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ సమితి ఉత్సవాలను కొనసాగిస్తోంది. గతంలో పీసీసీ అధ్యక్షుడిగా, ఇప్పుడు సీఎంగా ఈ ఉత్సవాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. రాష్ట్రంలో గణేశ్ మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందించింది. ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో ఎక్కడా సమస్యలు లేకుండా ఉత్సవాలను పూర్తిచేసుకున్నాం. ఉత్సవాలను విజయవంతంగా ముగించిన గణేశ్ ఉత్సవ సమితి సభ్యులను అభినందిస్తున్నా. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఉత్సవ సమితికి అన్ని విధాలుగా సహకారం అందిస్తాం అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఖైరతాబాద్ మహా గణపతి శనివారం గంగమ్మ ఒడికి చేరనున్నాడు. ఈ నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం ఖైరతాబాద్ వినాయకుడ్ని దర్శించుకున్నారు. బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు చేశారు. ఎన్ని కష్టాలు వచ్చినా.. నష్టాలు వచ్చినా అన్నింటిని భరించుకుంటూ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ ఉత్సవాలను నిర్వహించినందుకు ఉత్సవ కమిటీ-లోని ప్రతీ ఒక్కరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. దేశంలో ఎక్కడా లేని విధంగా గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలను నిర్వహించుకున్నాం. మహా గణపతి నిమజ్జనానికి ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు- పూర్తి చేశాము. మత సామరస్యానికి హైదరాబాద్ నగరం గొప్ప ఉదాహరణ. ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాలు తెలంగాణకి మంచి పేరు తెచ్చి పెట్టాయని అన్నారు.



మొదటిపేజీ తరువాయి

# ప్రపంచ దేశాలతో విద్యలో తెలంగాణ పోటీ పడాలి

హైదరాబాద్,సెప్టెంబర్5(సమయజ్యోతి):



తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలని,రావాల్సిన అసవరం ఉందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని, విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతిసమస్యను పరిష్కరిస్తున్నానని చెప్పారు. విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకు రావాల్సిన అవసరముందని అన్నారు. విద్యారంగాన్ని గత ప్రభుత్వం వ్యాపా రంగా మార్చుకుందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. గత ప్రభుత్వంలో నూతన నియామకాలు లేవని ఆరోపించారు. గొప్ప చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ- మూతపడే పరిస్థితికి వచ్చిందన్నారు. హైదరాబాద్ లోని మాదాపూర్ శిల్ప కళావేదికలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ప్రపంచ దేశాలతో విద్యలో తెలంగాణ పోటీ- పడాలని సీఎం అన్నారు. తెలంగాణకు ఎడ్యుకేషన్ పాలసి కావాలని స్పష్టం చేశారు. ఆ పాలసీ పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని సూచించారు. ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ మూడో సారి సీఎం కావడానికి కారణం విద్యా రంగంలో ఆయన తెచ్చిన మార్పులే అని గుర్తు చేశారు. తాను కూడా అలా కావాలని అనుకుంటున్నట్లు- సీఎం చెప్పారు. తనకు కూడా రెండో సారి, మూడో సారి సీఎం కావాలని ఉంటుంది అన్నారు. తాను ఫార్మ్ హౌస్‌లో పడుకుని మిమ్మల్ని పని చేయమని చెప్పానని, డీజిల్ మెకానిక్ నేర్చుకుంటే ఉపయోగం ఏంటని, బెంజ్ కార్ల కాలంలో అని సీఎం ప్రశ్నించారు. అంబాసడర్ కారు కావాలంటే ఫార్మ్ హౌస్‌కు వెళ్ళాలని అన్నారు. విద్యార్థుల జీవితాల్లో మార్పులు తీసుకురావాలని యంగ్ ఇండియా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీలు ఏర్పాటు- చేశామన్నారు. విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ బారిన పడుతున్నారు. డ్రగ్స్ మహమ్మారి తాలూకా స్థాయికి చేరిందని అన్నారు. దీనిని అరికట్టడానికి ఈగల్ ఫోర్స్ ఏర్పాటు- చేశామని చెప్పారు. అందరం కలసి అద్భుతమైన తెలంగాణను నిర్మిద్దామని పిలుపునిచ్చారు. కేజీ టు-పీజీ అంటే గతంలో ఉన్న ప్రభుత్వానికి మీరు సంపూర్ణ మద్దతు అందించారు. కేజీ 2 పీజీ ఉచిత నిర్బంద విద్య అందిందా అని సీఎం ప్రశ్నించారు. మారుమూల ప్రాంతాల్లో స్కూల్స్ మూత పడ్డాయో లేదో ఆలోచించాలని అన్నారు. తెలంగాణ నినాదాన్ని, ఉద్యమాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్లింది టీచర్‌లని గుర్తు చేశారు. తెలంగాణ సాధనలో క్రియాశీలకంగా వ్యవహరించిన టీచర్‌లు గత పదేళ్లలో ఎన్ని సమస్యలను పరిష్కరించుకున్నారని సీఎం ప్రశ్నించారు. గత పాలకులకు ఉపాధ్యాయుల సమస్యలను ప్రరిష్కరించాలనే ఆలోచన రాలేదు... తమ ప్రభుత్వం వచ్చాకే వారి సమస్యలు పరిష్కారం అయ్యాయని చెప్పారు. ప్రజా ప్రతినిధుల ప్రైవేట్ వర్సిటీ-లు పెట్టు-కొని వ్యాపారం చేశారని, ప్రభుత్వ వర్సిటీల్లో గత ప్రభుత్వం నియామకాలు చేపట్టలేదని విమర్శించారు. ఓయూ మూత పడే పరిస్థితికి వచ్చిందని అన్నారు.



గురుపూజోత్సవ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు బోధిస్తున్నట్లు చెప్పారు. ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ల కంటే నాణ్యమైన విద్య అందిస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. ఏటా 200 మంది టీచర్లను విదేశాలకు పంపి.. అక్కడి విద్యా విధానం అధ్యయనం చేసేలా ప్రోత్సహిస్తాం. దిల్లీలో కేజ్రీవాల్ రెండోసారి సీఎం కావడానికి ఆయన చేసిన విద్యాభివృద్ధే కారణం. నాకూ స్వార్థం ఉంది. టీ-చర్లు బాగా పని చేస్తే నేనూ రెండోసారి సీఎం అవ్వాలను కుంటు-న్నా. మీతోపాటే నేనూ కష్ట పడతా. నేను ఫామ్ హౌస్‌లో పడు కుంటా.. మళ్లీ సీఎంను చేయండి అని అనట్లేదు. విద్యాభివృద్ధి కోసం టీచర్లు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తా. ఐటీఐలు అప్‌డేట్ చేసి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌గా మార్చాం. ఏటీసీలో టాటా కంపెనీ కల్పించిన సదుపాయాలు చూస్తే నాకే మతిపోయింది. 140 కోట్ల మంది జనాభా ఉన్న భారత్.. ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణం సాధించలేదు. దక్షిణ కొరియాలో ఒక్క యూనివర్సిటికి చెందిన వారే 16 స్వర్ణపతకాలు సాధించారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీయండి. వారికి ప్రభుత్వమే అన్ని సదుపాయాలు కల్పిస్తుంది. క్రీడల్లో రాణించిన క్రికెటర్ సిరాజ్, బాక్సర్ నిఖత్ జరీన్ డీఎస్పీ అయ్యారని రేవంత్ తెలిపారు. చాలా చోట్ల కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్య అందడం లేదు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉపాధ్యాయులు క్రియాశీలక పాత్ర పోషించారు. ప్రతి గ్రామానికి జై తెలంగాణ నినాదాన్ని చేరవేసింది ఉపాధ్యాయులే. జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించేలా చేశారు. రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులు తమ సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకున్నారు? నేనూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే ఈ స్థాయికి వచ్చాను. గతంలో గురుపూజోత్సవం ఎప్పుడైనా జరిగిందా..? అందులో సీఎం పాల్గొన్నారా? తెలంగాణ పునర్నిర్మాణంలో టీ-చర్ల సహకారం కావాలి. పిల్లలు ఎక్కువ సమయం టీచర్ల వద్దే ఉంటారు. పిల్లలతో కలిసే టీచర్ల మధ్యాహ్న భోజనం చేయాలి. వర్సిటీలకు వీసీలను నియమించడానికి గత ప్రభుత్వానికి తీరిక లేదు. ప్రస్తుతం ప్రభుత్వం, టీ-చర్ల చొరవతో కొత్తగా 3 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. ప్రైవేట్ స్కూళ్ల టీ-చర్ల కంటే.. ప్రభుత్వ టీచర్లకు నైపుణ్యం ఎక్కువ. వివాదాస్పదమైన విద్యాశాఖ తీసుకోవద్దని నాకు కొందరు సూచించారు. అయినా వినకుండా ఈ శాఖను నా వద్దే ఉంచుకున్నా అని రేవంత్‌రెడ్డి అన్నారు.



చాలా మంది ముఖ్యమంత్రులు ఫైనాన్స్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖలను తమ దగ్గర పెట్టు-కుంటారు. కానీ తాను విద్యాశాఖను తన దగ్గర పెట్టు-కున్నట్లు- తెలిపారు. అత్యంత వివాదాస్పద శాఖ విద్యా శాఖ.. అది తనకు వద్దని పలువురు చెప్పారు... కానీ వివాదాస్పదం సంగతి చూద్దామనే తన దగ్గర పెట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. వాస్తవానికి విద్యాశాఖ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమైన శాఖ అని.. అందుకే దానిని తాను పర్యవేక్షిస్తున్నట్లు- చెప్పారు. కొంత మంది అవగాహన రాహిత్యంతో ఈ శాఖకు మంత్రిని పెట్టమని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. విమర్శలకు ఒకటే మాట చెప్తున్నా... ఈ శాఖలో ఉన్న సమస్యల పరిష్కారం కోసమే దీనిని తన దగ్గర పెట్టుకున్నట్లు- స్పష్టం చేశారు.గత ప్రభుత్వంలో గురుపూజోత్సవం జరిగిందా.. ఆ కార్యక్రమానికి అప్పటి ముఖ్యమంత్రి వచ్చారా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మీ లాంటి టీ-చర్‌లు చెప్పిన చదువు నేర్చుకునే ఈ స్థాయికి వచ్చానని ఆయన అన్నారు. ఉపాధ్యాయులను చిన్నచూపు చూసే ఆలోచన ప్రజాప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు ఎక్కువగా ఉన్న, తక్కువగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నారని, దీనికి కారణం అయితే తాను కావాలి లేదంటే ఉపాధ్యాయులు అయ్యి ఉండాలని అన్నారు. ప్రైవేట్ స్కూల్స్‌లో కన్నా ప్రభుత్వ స్కూల్ టీ-చర్‌లు అధికంగా చదువుకున్నవారు.. ఇకపై సర్కార్ స్కూల్స్‌లో పిల్లల నమోదు సంఖ్య పెరగాలని అన్నారు. స్కూల్స్‌లో మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని అందుకే ప్రతి ఏడాది రూ.130 కోట్ల సీఎస్ఆర్ నిధులు పాఠశాలలో క్లీనింగ్‌కు కేటాయించినట్లు- పేర్కొన్నారు. ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు అస్వస్థతకు గురవడం తనకు బాధ కలిగిందని సీఎం అన్నారు. ఇకపై ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని.. అప్పుడప్పుడు తాను కూడా వచ్చి మీతో, విద్యార్థులతో కలిసి భోజనం చేస్తానని సీఎం అన్నారు.

మొదటిపేజీ తరువాయి

# జిఎస్టీ పరిధిలోకి పెట్రోల్, డీజిల్‌లను తీసుకు రాలేం

తమ ప్రభుత్వానికి పౌరుల అవసరాలే ప్రథమ ప్రాధాన్యమని, ఆ తర్వాతే ఆదాయం గురించి ఆలోచిస్తామని పేర్కొన్నారు. టారిఫ్‌ల వల్ల ఎగుమతిదారులకు ఎదురయ్యే సమస్యల పరిష్కారంపైనా కేంద్రం దృష్టిపెట్టినట్లు- తెలిపారు. ప్రస్తుతానికి పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకొచ్చే ప్రతిపాదనేదీ లేదని మరోసారి స్పష్టం చేశారు. సామాన్యులపై పన్ను భారం తగ్గించేందుకే జీఎస్టీ విధానంలో ఈ సవరణలు చేసినట్లు తెలిపారు. జాతీయ మీడియా సంస్థ 'ఇండియాటు-డే'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో నిర్మల ఈ వ్యాఖ్యలు చేశారు. వన్ నేషన్- వన్ ట్యాక్స్ మంచి ఆలోచనే కానీ.. ఆచరణలో అది సాధ్యం కాదు. అభివృద్ధిలో వైవిధ్యాలు ఉన్నప్పుడు ఏకరూప జీఎస్టీ రేటును అమలు చేయడం అన్యాయమవుతుంది. మెర్సిడెస్ బెంజ్ కారు, హవాయి చెప్పులకు ఒకే పన్ను రేటు- విధించగలమా? అని ప్రశ్నించారు. ప్రస్తుతం మన దేశ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితంగా ఉంది. అభివృద్ధి చెందిన రంగాలు అధిక పన్నులను కట్టగలుగుతాయి. అభివృద్ధి చెందని రంగాలకు అది భారమవుతుంది. ఒకవేళ భారత్ అన్ని రంగాల్లో సంపూర్ణంగా అభివృద్ధి చెందితే అప్పుడు ఒకే పన్ను విధానం సాధ్యమవుతుందని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఈ సందర్భంగా విపక్ష కాంగ్రెస్ పార్టీపై ఆర్థిక మంత్రి విమర్శలు గుప్పించారు. ఒకప్పుడు జీఎస్టీని గబ్బర్ సింగ్ ట్యాక్స్ అంటూ ఎగతాళి చేసిన వారే.. ఇప్పుడు పన్ను సంస్కరణలు చేయగానే క్రెడిట్ తీసుకునేందుకు ఆరాటపడుతున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో 91శాతం వరకు ఆదాయపు పన్ను విధించిన రోజులు ఉన్నాయని దుయ్యబట్టారు. జీఎస్టీలో సంస్కరణ వల్ల రాష్ట్రాలతో పాటు- కేంద్రానికి కూడా ఆదాయంలో కొంత కోత ఉంటుందని నిర్మలాసీతారామన్ తెలిపారు.



# నేటి నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు

## ట్యాంక్ బండ్ పరిసరాల్లో భారీగా బందోబస్తు

విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు

ఉదయం ఆరు నుంచి నిమజ్జనం ప్రారంభం

ప్రధాన రూట్లలో ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగింపు

చివరి రోజు ఖైరతాబాద్‌కు పోటెత్తిన జనం

హైదరాబాద్,సెప్టెంబర్5(సమయజ్యోతి):

వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పక్కాగా ఏర్పాట్లు చేపట్టారు. ట్యాం బండ్ పరిసరాల్లో క్రేన్లు సిద్దంగా ఉన్నాయి. పోలీసులు బందోబస్తు కోసం రంగంలోకి దిగారు. శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 10 గంటల వరకు హైదరాబాద్‌లో నిమజ్జన కార్యక్రమం జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. నగరవాసులు.. పోలీసులకు సహకరించి, ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. నిమజ్జనం కోసం 10 బేబీ పాండ్లు, 8 పోర్టబుల్ వాటర్ ట్యాంక్‌లు, 8 ఎక్స్కవేషన్ పాండ్లను ప్రభుత్వం ఏర్పాటు- చేసింది. నిమజ్జనం సమయం లో కరెంట్ పోకుండా, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ శాఖ పకడ్బందీ చర్యలు చేపట్టింది. 10 అడుగుల కంటే ఎక్కువ ఎత్తున్న విగ్రహాల వెంట ఒక విద్యుత్ శాఖ అధికారి ఉండనున్నారు. వినాయక నిమజ్జనం పోలీసులకు ఛాలెంజింగ్ అని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ అన్నారు. నిమజ్జనం ఏర్పాట్లపై ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ చాలా కీలకమని, అందుకే నెల ముందు నుంచే ఏర్పాట్లు- చేసినట్టు చెప్పారు. ఆర్అండ్‌బీ, సమాచారశాఖ, జీహెచ్ఎంసీ, ఆర్టీసీ, రవాణా, విద్యుత్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటున్నామని తెలిపారు. శనివారం ఉదయం 6గంటలకు ఖైరతాబాద్ గణేశ్ నిమజ్జనం ప్రారంభమై.. మధ్యాహ్నం 2గంటలకు పూర్తయ్యే అవకాశముంది. నిమజ్జన కార్యక్రమంలో సుమారు 10లక్షల మంది పాల్గొంటారని అంచనా. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు- చేశాం. 3,200 మంది ట్రాఫిక్ పోలీసులు రెండు షిఫ్టుల్లో పనిచేస్తున్నారు. నిమజ్జనంలో పాల్గొనే భక్తులు ప్రజారవాణాను ఎక్కువగా ఉపయోగించు కోవాలని సీపీ తెలిపారు. గణేష్ నిమజ్జనాల కోసం నెల రోజుల ముందునుంచే రూట్ సర్వే చేసి ఆయా విభాగాలకు అవసరమైన సూచనలు ముందుగానే చేశామని తెలిపారు. విగ్రహాలు అమ్మే దూల్ పేట్ లాంటి ప్రాంతాల్లో కూడా ప్రణాళికా బద్ధంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నట్లు- చెప్పారు. ఈ సారి వినాయక నిమజ్జనాలకు పది వేల పైగా టస్కర్ వాహనాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. పది లక్షల మంది భక్తులు నిమజ్జనంలో పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు.

# గణనాథుడికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పూజలు

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రాజన్న సిరిసిల్ల కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన గణనాథుడికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం పూజలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లోని ఆయా శాఖల అధికారులు, సిబ్బంది వినాయకుడి భక్తి శ్రద్ధలతో శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. సిరిసిల్ల మానేరు తీరంలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, కలెక్టరేట్ ఏఓ రాంరెడ్డి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, రాంచందర్, ప్రవీణ్,లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జునరావు, డీటీసీపీఓ అన్సార్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

జీఎస్టీ భారాన్ని తగ్గిస్తూ మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం మండల బిజెపి అధ్యక్షులు సౌల్ల క్రాంతికుమార్, జిల్లా నాయకులు మల్లారపు సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. దేశంలో నిత్యావసర వస్తువుల పై జీఎస్టీ భారాన్ని తగ్గిస్తూ, సామాన్య ప్రజలకు స్వదేశీ వస్తూ వినియోగంతో దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందని, ప్రధాని నరేంద్ర మోది అధ్యక్షతన జీఎస్టీ కమిటీ సమావేశంలో జిఎస్టి బారాన్ని తగ్గించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.



# సూర్య గణేష్ మండలి జెర్సీలు ఆవిష్కరించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 04 బజార్ హత్నూర్**

బజార్ హత్నూర్ మండల కేంద్రంలో గలా సూర్య గణేష్ మండలి యొక్క జెర్సీలను శుక్ర వారం నాడు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ శాంతియుతంగా నిమజ్జనం చేపట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో బజార్ హత్నూర్ మండల బీ ఆర్ ఎస్ యువజన సంఘం అధ్యక్షుడు డుబ్బులు చంద్రశేఖర్ సుకుమార్ తదితరులు పాల్గొన్నారు



# సిరిసిల్ల మానేరు తీరంలో నిమజ్జన వేడుకల ఏర్పాట్లు : పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

సిరిసిల్లలో శనివారం నిర్వహించనున్న వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వినాయక విగ్రహాల నిమజ్జనానికి సిరిసిల్లలోని మానేరు తీరంలోని బ్రిడ్జి వద్ద చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీ మహేష్ బి గితే పలు శాఖల అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ మాట్లాడారు. వినాయక మంటపాల నిర్వాహకులు తమ విగ్రహాలను భక్తి శ్రద్ధల మధ్య వేడుకలు నిర్వహిస్తూ వైభవంగా తరలించాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు, యువత ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్ళి, వేడుకలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. వినాయక నిమజ్జన స్థలం వద్ద విద్యుత్ దీపాల ఏర్పాటు, ఇతర సౌకర్యాల విషయంలో పక్కా ప్రణాళికతో ఉండాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వినాయక విగ్రహాలు వచ్చే, వెళ్లే దారిలో ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని, స్టేజ్, కూర్చునేందుకు కుర్చీలు వేయించాలని, క్రేన్స్ సిద్ధంగా ఉంచాలని సూచించారు. కళాకారులతో ప్రదర్శన ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, ఆయా శాఖల అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.



# ధర్మపురం గ్రామం లో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు.

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత మండల పరిధి ధర్మాపురం గ్రామంలో హనుమాన్ నగర్ వినాయక నిమజ్జన వేడుకలు అంగరంగ వైభవంగా కమల పండుగ జరుపుకున్నారు. గ్రామ పురవీధుల గుండా మేళ తాళాలు, భాజా భజంతులతో భక్తి పాటలకు నుత్యాలు చేశారు. వినాయకుని లడ్డు సవాలు 52,000 వేల రూపాయలు పడి వడ్డే శ్రీనివాసులు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చేతుల మీదుగా.. ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**



అంకితభావంతో విధులు నిర్వహించే ఉపాధ్యాయులకు గుర్తింపు ఉంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అతిథులు హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. విద్యారంగ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తుందని తెలిపారు. ఇందులో భాగంగా 11వేల టీచర్ పోస్టులు భర్తీ చేసిందని, ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించిందని, బదిలీలకు అవకాశం కల్పించిందని వివరించారు. ఉపాధ్యాయ హక్కుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. అన్ని పాఠశాలల్లో వసతులు కల్పించేందుకు నిధులు మంజూరు చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో రూ. 200 కోట్లతో 25 ఎకరాల విస్తీర్ణంలో అన్ని వర్గాల విద్యార్థులకు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తుందని వెల్లడించారు. అలాగే ఏటిసి సెంటర్లు మంజూరు చేసిందని దీంతో విద్యార్థులు యువతకు వివిధ రంగాల్లో నైపుణ్యత అంది పుచ్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. మారుతున్న కాలానికి అణుగుణంగా ఉపాధ్యాయులు కూడా సాంకేతిక, నైపుణ్యతను అందిపుచ్చుకోవాలని, విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. తల్లిదండ్రులు జన్మనిస్తే, ఉపాధ్యాయులు విద్యార్థులను ఉన్నత స్థానాలకు ఎదిగేలా కృషి చేస్తారని వివరించారు. రాష్ట్రంలో జిల్లాను విద్యారంగంలో ఉన్న స్థానంలో నిలిపేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. ఉత్తమ అవార్డులు పొందిన టీచర్లను స్ఫూర్తిగా తీసుకొని మిగతా ఉపాధ్యాయులు కూడా విశేష కృషి చేసి అవార్డులు స్వీకరించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

**జాతీయ, రాష్ట్రస్థాయి అవార్డులకు ఎంపిక అవ్వాలి**

జిల్లాలోని టీచర్లు జాతీయ, రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక అవ్వాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా టీచర్లు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని గుర్తు చేశారు. ఆయన సేవాగుణం, అంకితభావం, విలువలు, నైపుణ్యతను ఉపాధ్యాయులు అందరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. రాధాకృష్ణన్ తనకు వచ్చే జీతంలో 75 శాతం పేద బడుగు బలహీన వర్గాలు ప్రజలకు అందించే వారిని గుర్తు చేశారు. లిహెల్ప్ ఏజ్ ఇండియాలి సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగించారని, బ్రిటిష్ ఇండియా లో నైట్ హుడ్ అవార్డు స్వీకరించారని గుర్తు చేశారు. భారతీయ సాంప్రదాయాలు, సంస్కృతి, విద్యావిధానం గొప్పదని తన రచనల్లో వివరించారని పేర్కొన్నారు. రాధాకృష్ణన్ భారత ఉపరాష్ట్రపతిగా సేవలందించారని గుర్తు చేశారు. ఆయన సేవా గుణం, ఉపాధ్యాయ వృత్తిలో అందించిన విలువైన సేవలు ఆయనను ఇప్పటికీ నిలిచిపోయేలా చేశాయని పేర్కొన్నారు. తనది మద్రాస్ రాష్ట్రమైన కూడా కలకత్తా ఇతర ప్రాంతాల్లో సేవలందించారని తెలిపారు. ఉపాధ్యాయులకు బదిలీలు సహజమని గుర్తు చేశారు. ఎక్కడ ఉన్నా కూడా పాఠశాల, విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు తాము బోధిస్తున్న పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా కృషి చేయాలని, విద్యార్థులకు సులభమైన రీతిలో పాఠాలు బోధించాలని తెలిపారు. విలువలు, క్రమశిక్షణ పాటిస్తూ విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. పదో తరగతి ఫలితాల్లో మన జిల్లా రాష్ట్రస్థాయిలో ఐదో స్థానంలో నిలిచిందని, జిల్లా ప్రథమ స్థానంలో నిలిచేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు ఉపాధ్యాయులందరూ అంకితభావంతో సేవలందించాలని సూచించారు. ప్రభుత్వ విద్యా సంస్థలపై విద్యార్థులు, తల్లిదండ్రులకు నమ్మకం కలిగించేలా బోధించాలని, విద్యార్థులను తీర్చిదిద్దాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

**ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు వీరే..**

చకినాల శ్రీనివాస్, గుర్రం కృష్ణారెడ్డి, కైరి పద్మ, సీహెచ్ సత్తయ్య, గోలి రాధాకిషన్, అరుకాల బాల్ రెడ్డి, బోగారపు నవీన్, కట్ట రవీందర్, గోవులకొండ శ్రీనివాస్, ఎన్ దేవేందర్, నరహరి నాగమణి, జంగిటి రాజు, పీచు సుభాష్ రెడ్డి, గుండమనేని మహేందర్ రావు, దిడిగం స్రవంతి, బద్దం రవీందర్ ఓరుగంటి పద్మకళకు అవార్డులు అందజేసి, సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల, వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్లు స్వరూపారెడ్డి, రాజు, డీఈవో వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం పాల్గొన్నారు.

# ఎగువనుంచి ఆగిన వరదనీరు

## శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గేట్లు మూసివేత

**నిజామాబాద్,సెప్టెంబర్5(సమయజ్యోతి):**

నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గేట్లు శుక్రవారం మూసివేసినట్లు- ప్రాజెక్టు ఎస్ఇ జగదీశ్ తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటల వరకు ఎగువ నుంచి 70,188 వేల క్యూసెక్కుల వరద రావడంతో 9 గేట్ల ద్వారా 24 వేల 950 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదిలామని తెలిపారు. ఉదయం 11 గంటలకు గేట్లను మూసివేసి మిగతా కాలువల ద్వారా నీటి సరఫరా కొనసాగించామని అన్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 1,091.00 అడుగులు, 80.50 టిఎంసిలు కాగా శుక్రవారం సాయంత్రానికి 1,090.10 అడుగులు 77.289 టిఎంసిల నీరు నిల్వ ఉందని ఎఇఇ అక్తర్ తెలిపారు. వరద కెనాల్‌కు 18 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నట్లు- డిఇ గణేశ్ తెలిపారు. కాకతీయ కాలువకు 4,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు. ఈ రెండు కెనాల్స్ ద్వారా నీటిని విడుదల చేయడంతో జలవిద్యుత్ కేంద్రంలోని 4 టర్బయిన్ల ద్వారా 36.45 మెగావాట్ల కరెంటు- ఉత్పత్తి చేశామని విద్యుత్ ఉత్పత్తి ఉపకేంద్రం డిఇ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 19.5486 మిలియన్ యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి అయిందని తెలిపారు.

# టిజిబి సోనల మేనేజర్ వినియోదారులకు అందించిన సేవలు చిరస్మరణీయం.

**సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 05 బజార్ హత్నూర్ బోథ్**

సోనాల మండల కేంద్రం లోని టి జి బి బ్యాంక్ మేనేజర్ నరేంద్ర శర్మ సోనాల మండల రైతులకు స్వయం సహాయక సంఘాలకు ముద్రా రుణాలు వ్యక్తిగత రుణాలు. పీఎం ఎఫ్ఎంఈ. పి ఎం ఈ జిపి. ఐటీడీఏ ఎస్ ఎస్ లోన్లు ఇచ్చి ఎందరో మందికి స్వయం ఉపాధికి తోడ్పాటు అందించిన గొప్ప వ్యక్తి నరేంద్ర శర్మ అని పలువురు అయినా అందించిన సేవలను కొనియాడారు. గిరిజన గ్రామాలలో తిరుగుతూ స్వయం సహాయక సంఘాల సభ్యులను ఆర్థిక అక్షరాస్యత పై చైతన్యం చేసి బ్యాంకు లావాదేవీల పైన ప్రభుత్వం అందించే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ రుణాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను పూర్తిగా నిరుపేదల దరికి చేర్చిన వ్యక్తి నరేంద్ర శర్మ అని అన్నారు. శనివారం సాయంత్రం సోనాల బ్యాంకులో నరేంద్ర శర్మకు గ్రామ కమిటీ గ్రామ పెద్దలు గ్రామస్తులు ఐకెపి వివో ఏలు అందరు కలిసి మేనేజర్ నరేంద్ర శర్మ అందరికీ ఒకే దృష్టితో చూసి రుణాలు అందించి వారి జీవితాలలో వెలుగు నింపిన గొప్ప మహోన్నత వ్యక్తి అని అన్నారు. గత మూడున్నర సంవత్సరాలు. మారుమూల మండలమైన సోనాలలో బ్యాంక్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తూ అందరితో ఎప్పుడూ కలుపు మెరుపుగా ఉంటూ చీఫ్ మేనేజర్ గా పదోన్నతి పై మహబూబ్ నగర్ జిల్లాకు బదిలీపై వెళ్తున్న మేనేజర్ కు పలువురు వీడ్కోలు సమావేశం నిర్వహించి స్వీట్ తినిపించి బొకేని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు గ్రామ కమిటీ పెద్దలు గ్రామస్తులు ఐకెపిపిఓఏలు ఐకెపి వివో ఏలు బ్యాంక్ మిత్ర బ్యాంకు సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/5332
సమయజ్యోతి
ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దిన పత్రిక

## సంపాదకీయం

# వ్యవసాయం సంస్కరణలు చేపట్టాలి

ఒక్కో రైతుది ఒక్కో బాధ..ఒక్కో గాధ.. కన్నీరు లేని రైతు కనిపించడు. ఏ పంట వేసినా కన్నీరు దిగమింగుకుని మనకు అన్నం పెడుతున్నాడు. అంటే ఒక్కొక్కరూ ఒక్కో పంటతో మన నోట్లో ముద్ద దిగడానికి, మనం భూమ్మీద బతకడానికి ఆసరాగా నిలబడుతున్నారు. మనకు ఆక్సిజన్ ఎక్కిస్తున్నారు. కానీ వారు మాత్రం ఎలాంటి ఆసరా లేకుండా సత్తువ తగ్గి పోతున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా వారిని గుర్తించడం లేదు. మొన్నటి వర్షాలు, వరదలకు లక్షల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. వారిని ఎప్పటికి ఆదుకుంటమో తెలియదు. అరకొర సాయంతో వారిని మోసం చేయడం చూస్తున్నాం. రైతులకు గట్టిగా నిలబడి ఆదుకునే కార్యక్రమాలు చేపట్టాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలకు ప్రోత్సాహాలు పెరగాలి. బ్యాకులు ఇతోధికంగా వారికి రుణాలు ఇవ్వాలి. ఇకపోతే లక్షకోట్ల విలువైన వంటనూనెలు దిగుమతి చేసుకుంటున్నామని ప్రధాని మోడీ తాజాగా తెలిపారు. విదేశీ వస్తువుల కన్నా స్వదేశీ వస్తువులను వాడమని చెప్పారు. జిఎస్టీ సంస్కరణల గురించి గొప్పలు చెప్పటిన ప్రధాని మోడీ...మార్కెట్లో ఆషాడం సేల్ లాగా జిఎస్టీని తీసుకుని వచ్చారు. జిఎస్టీ పన్నుల మోత మోగించింది వారే. ఇప్పుడు తగ్గించి గొప్పలు చెప్పుకుంటున్నది వారే. నిజంగానే సంస్కరణలపై చిత్తశుద్దివుంటే వ్యవసాయ సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. మనదేశంలో పండే పంటలను తిందామని పిలుపు ఇవ్వాలి. కార్యాచరణ చేపట్టాలి. మన నేలలన్నీ నూనెలు పండిస్తున్నాయి. కానీ ఇక్కడ నువ్వులు, వేరుశనగ, పొద్దుతిరుగుడు లాంటి నూనె గింజలు పండించినా ఆదుకునే దిక్కు లేకుండా పోతోంది. నూనెల దిగుమతి కోసం తగలేస్తున్న లక్షకోట్లు తక్కువేం కాదు. తలచుకుంటే ఈ దిగుమతులను ఆపలేని పనికాదు. కానీ మోడీ గత పదేళ్లుగా ఈ విషయంలో ఎందుకు ఆలోచన చేయడం లేదన్నదే ప్రశ్న. దేశీయంగా నూనె పంటలను ప్రోత్సహించడం పెద్ద పనేం కాదు. ఆరోగ్యానికి కూడా మంచిది. కానీ అలా చేయడానికి ప్రభుత్వాల వద్ద పథకాలు లేవు. ప్రోత్సహించా లన్న దమ్ము లేదు. అందుకే ఏ పంట వేసినా రైతులు అల్లకల్లోలం అవుతున్నారు. మొన్నటికి మొన్న మామడి రైతు, అంతకుముందు వరి, జొన్న, మొక్కజొన్న రైతులు నానా యాతన పడ్డారు. ఇప్పుడు ఉల్లిరైతుల వంతు కూడా వచ్చింది. రిటైల్‌గా మనమంతా కిలో 25 పెట్టి కొంటున్న ఉల్లి రైతులకు మాత్రం పది రూపాయలకు కూడా గిట్టుబాటు చేయడం లేదు. ఉల్లి రైతులను నష్టాల ఘాటు ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. గత ఏడాదితో పోలిస్తే ధర భారీగా పతనమైంది. మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాలు ఉల్లిని రూ.1,200 చొప్పున కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ ధరకు ఇప్పటికే కొంత సరుకును కొనుగోలు చేసింది. అయితే, ఈ ధర తమకు ఏ మాత్రమూ గిట్టుబాటు- కాదని రైతులు చెప్తున్నారు. పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఉందని, తీవ్రంగా నష్టపోతున్నామని వాపోతున్నారు. ఉల్లిని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించినా పెద్దగా ఫలితం రాలేదు. ఏలా ఇదో ప్రహసనంగా మారుతోంది. ఇటీవల వరకు వర్షాలు కురవడంతో పంట పాడవుతుందని రైతులు తీవ్ర ఆందోళన చెందారు. ఉల్లిని దాచుకోవడానికి, అమ్ముకోవడానికి ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం వర్షాలు తెరపివ్వడంతో వెంటనే విక్రయించుకుంటున్నారు. మళ్లీ వర్షాలు పడితే ఉల్లి కుళ్లిపోతుందనే భయం వారిని వెంటాడుతుండడంతో కోతలపై దృష్టి పెట్టారు. ఉల్లి రైతుల కష్టాలు, నష్టాలపై పత్రికల్లో వచ్చిన కథనాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాలు రూ.1,200 చొప్పున కొనుగోలు చేస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో సోమవారం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్ కర్నూలు మార్కెట్ యార్డ్‌లో మార్క్‌ఫెడ్ ద్వారా ఉల్లి కొనుగోలును ప్రారంభించారు. సెప్టెంబర్ నెల మొత్తం ఈ సంస్థ ద్వారానే ఉల్లిని అదే ధరకు కొనుగోలు చేస్తామని ప్రకటించారు. ఎకరాకు 70 క్వింటాళ్ల ఉల్లి దిగుబడి వస్తోంది. క్వింటాలు రూ.1,200 లెక్కన కొంటే రైతుకు రూ.84 వేలు మాత్రమే లభిస్తుంది. ఎకరా ఒక్కంటికీ రూ.66 వేల నష్టం వస్తోంది. తమకు గిట్టుబాటు- ధర కల్పించాలని కోరుతున్నారు. సెప్టెంబర్ మధ్యలో ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు ఆపేసినా, అక్టోబర్‌లో కొనుగోలు చేయకపోయినా రైతుకు నష్టం మరింత పెరిగే అవకాశం ఉంది. మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు నిర్ణయం ఆలస్యం కావడంతో కొందరు రైతులు అప్పటికే తమ పంటను మరింత తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వచ్చింది. మెత్తబడిన, తడిసిన, కుళ్లిన ఉల్లిని వేరు చేసి తేవాలని మార్క్‌ఫెడ్ అధికారులు చెప్తున్నారు. రైతులు ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ నంబరు, ఇ-పాస్ రిసిప్ట్ ఇస్తే సరుకును తీసుకొని రశీదు ఇస్తున్నారు. వారం రోజుల్లో డబ్బులు జమ అవుతాయని అధికారులు చెబుతున్నారు. సకాలంలో ప్రభుత్వం డబ్బులు జమ చేయకపోతే ధాన్యం బకాయిలులాగ ఉల్లి బకాయిలూ మిగిలిపోయే అవకాశం ఉందనే ఆందోళన రైతుల్లో ఉంది.సుంకాలు తగ్గించి ఎగుమతులు పెంచాలి. కనీసం రూ.3 వేలకు ఉల్లిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరుకుం టున్నారు. ఇకపోతే నూనెల దిగుమతులు తగ్గించుకోవడం ద్వారా విదేశీ మారకాన్ని మిగిల్చవచ్చు. ఈ డబ్బును రైతులకు కేటాయిస్తే వారు బ్రహ్మాండగా అన్ని నూనె గింజలను పండించగలను మన భూముఉల కూడా అందుకు అనుగుణంగా ఉన్నాయి. ఈ క్రమంలో కేంద్రం నిర్ణయం తీసుకోవాలి. నూనె గింజల పంటలకు ప్రోత్సాహం ఇవ్వాలి. కేవలం పామాయిల్‌పై కాకుండా నువ్వులు, వేరుశనగ పంటలు పండించగి గానుగ నూనెలను ప్రాచుర్యంలోకి తీసుకుని రావాలి. యూరియా వంటి రసాయన ఎరువులకు చెక్ పెట్టాలి. సేంద్రియ వ్యవసాయంతో దేశాన్ని ఆరోగ్యకరంగా నిలపాలి. మన పంటలు మనం తిందామన్న నినాదం రావాలి. అప్పుడు రైతులకు,ప్రజలకు కూడా మేలు జరుగుతుంది. ఇకపోతే అమెరికా పన్నుల భారం రాష్ట్రంలోని ఆక్వా రంగంపై తీవ్ర ప్రభావం చూపనుంది. సముద్ర ఉత్పత్తిలోను, రైతులు పెంచే చెరువుల్లో ను రొయ్యలు ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించాయి. భారత్ నుండి 67 దేశాలకు ప్రధానంగా అమెరికాకు రొయ్యలు ఎగుమతి అవుతున్నాయి. దేశ ఉత్పత్తిలో 70 శాతం ఆంధ్రప్రదేశ్‌లోనే జరుగుతోంది. దేశ ఎగుమతుల్లో 60 శాతం ఆంధ్రా నుండే. ఇందులో 28 నుండి 30 శాతం అమెరికాకు వెళుతోంది. ఎపి రాష్ట్రంలో జరుగుతున్న రూ.25,000 నుండి రూ.30,000 కోట్ల విలువైన రొయ్యల ఉత్పత్తిలో సింహ భాగం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుండే. ఉమ్మడి తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, శ్రీకాకుళం జిల్లాలతోపాటు- ఇటీవల కాలంలో రాయలసీమ జిల్లాల్లో కూడా ఉత్పత్తి జరుగుతోంది. ఆంధ్రతోపాటు- తమిళనాడు, ఒరిస్సా, కేరళ తదితర రాష్ట్రాల్లోనూ ఉత్పత్తి ఉంది. దేశంలో 10 లక్షలకు పైగా ఆక్వా రైతులు వుండగా రాష్ట్రంలో 2.50 లక్షల రొయ్యల రైతులుంటారని అంచనా. మొత్తం ఆక్వా రంగంపై 30-40 లక్షల మంది ప్రత్యక్ష పరోక్ష ఉపాధి పొందుతున్నారని అంచనా. అమెరికా పన్నుల నేపథ్యంలో దేశ ఆక్వా రంగానికి అందునా ఆంధప్రదేశ్, గోదావరి జిల్లాలకు తీవ్ర నష్టం, కుదుపు ఉంటుంది. ఆక్వా రైతాంగం తీవ్ర ఆందోళన, ఆవేదన, ఆగ్రహంతో ఉన్నారు. అతి పెద్ద దేశమైన చైనా మాదిరిగా ఎదిరించే శక్తి, పన్నులకు ప్రతిగా పన్నులు వేసే ధైర్యం మన ప్రభుత్వానికి లేదు. ఆక్వా ఉత్పత్తులకు దేశీయంగా మార్కెట్ సౌకర్యం కల్పించాలి. వ్యవసాయ, ఆక్వా రంగ రైతాంగాన్ని ఆదుకునే ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. కష్టాలతో అనేక సమస్యలను ఎదుర్కొంటూ పండిస్తున్న రైతులకు ఏటా దెబ్బమీద దెబ్బ పడుతున్నా పరిష్కార దిశగా చర్యలు కానరావడం లేదు.

# కోశికే రాజశేఖర్ దంపతుల ఆధ్వర్యములో అన్నప్రసాద వితరణ

**ఆందోల్ (సమయజ్యోతి) సెప్టెంబర్ 5:**

ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో వినాయక నవరాత్రి ఉత్సవాలో భాగముగా సాయి గణేష్ యూత్ ఆధ్వర్యములో ప్రతిష్టించిన గణేష్ మండపం వద్ద కోశికే రాజశేఖర్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కోశికే రాజశేఖర్ దంపతులు అన్నప్రసాద వితరణ చేపట్టారు.ఈ సందర్భంగా కోశికే రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఆ మహాదేవుడు విఘ్నలకు అధిపతి అయిన వినాయకుని చల్లని దీవెనలతో ఇందిరానగర్ కాలనీలోనీ వినాయక మండపాల వద్ద అన్నప్రసాద వితరణ మరియు పులిహోర పంపిణీ చేశాను అన్నారు. జోగిపేట పట్టణ ప్రజలపై ఆ సిద్ధి వినాయకుని చల్లని దీవెనలతో అందరూ సుఖ సంతోషలతో సుభిక్షంగా వుండాలి అని ప్రత్యేకముగా వేడుకున్నాను అన్నారు.ఈ అన్నప్రసాద కార్యక్రమములో ఆత్మ కమిటీ సభ్యులు చిట్యాల మధు,మాజీ కౌన్సిలరులు శరత్ బాబు,లక్ష్మణ్,దాకూరి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రపు కృష్ణ, బేగారి అనిల్, ఆకుల నందు,సాయి గణేష్ యూత్ సభ్యులు పిట్ల ప్రశాంత్,ఆనంద్, మహేష్,యాదగిరి,శ్రీనివాస్,కాలనీ యువకులు,మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు



# సాయి ఎక్సలెంట్ స్కూల్లో ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**జూలూరుపాడు,సెప్టెంబర్ 5, సమయజ్యోతి**

జూలూరుపాడు మండల కేంద్రంలోని పాపకొల్లు రోడ్డు నందు గల సాయి ఎక్సలెంట్ స్కూల్లో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ ఆరెబోయిన శారదాదేవి జ్యోతి ప్రజ్వళన చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యారంగంలో చాలా ముఖ్యమైన పాత్ర పోషించారని కొనియాడారు. ఆయన పుట్టినరోజును జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. రాధాకృష్ణన్ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న సమయంలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన విధానం ఉపాధ్యాయ వృత్తికి చాలా అవసరమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఉపాధ్యాయులు రకరకాల ఇబ్బందులను ఎదుర్కొంటూ విద్యా బోధనలు సాగించాల్సి వస్తుందన్నారు. ఉపాధ్యాయ వృత్తి చాలా ప్రాముఖ్యమైనదని, ఉపాధ్యాయులు అందరూ కూడా సమిష్టిగా కృషి చేసి పాఠశాల అభివృద్ధికి సహకరించాలన్నారు. అనంతరం స్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా విద్యార్థులు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ అలరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఆరె బోయిన హుస్సేన్, నాగలక్ష్మి, శివ కుమారి, ఉపాధ్యాయులు అశోక్, సత్యవతి, నబీన, అనిత, నవ్య, సరిత, దుర్గ భవాని, సరిత, ప్రశాంతి, వీణ, రమేష్, విజయ, ఉదయభాను, అరుణ, నందిని, విద్య, కళ్యాణి, స్నేహ, పావని, సరోజ, రూప, రుచిత, శిరీష, రామాదేవి, అఖిల తదితరులు పాల్గొన్నారు.




# ప్లాస్టిక్‌పై మహా యజ్ఞం

## ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న తిప్పర్తి శివ

**జూలూరుపాడు సెప్టెంబర్ 5 సమయజ్యోతి**

జూలూరుపాడు ప్రధాన రహదారులపై శుక్రవారం ప్లాస్టిక్ వినియోగాన్ని నిరోధిస్తూ ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని తిప్పర్తి శివ నిర్వహించారు . ప్రజలలో ప్రత్యక్షంగా కలిసిపోతూ, ప్లాస్టిక్ వల్ల కలిగే భయంకర పరిణామాలను తెలియజేస్తూ జూలూరుపాడు కు చెందిన తిప్పర్తి శివ చేతపత్రాలు పంపిణీ చేశారు.బస్సులలో, రోడ్లపై ప్రయాణిస్తున్న వారికి ఆయన స్వయంగా లిఫ్లెట్లు అందిస్తూ "ప్లాస్టిక్ నివారణ మహా యజ్ఞంలో విజయవంతం చేద్దాం" అని పిలుపునిచ్చారు. తలపాగా, దుస్తులపై నినాదాలు రాసుకొని, చేతిలో ప్లకార్డు పట్టుకుని ఆయన చేసిన వినూత్న ప్రచారం పాదచారుల దృష్టిని ఆకర్షించింది."ప్లాస్టిక్ వల్ల పర్యావరణం నాశనం అవుతోంది. మన భవిష్యత్తు తరాలకు శుభ్రమైన భూమి అందించాలంటే ఇప్పుడే చర్యలు తీసుకోవాలి" అని శివ పేర్కొన్నారు. ప్లాస్టిక్ సంచుల బదులు జూట్, వస్త్ర సంచులు వాడాలని, ఒక్కసారి వాడేసి పారేసే వస్తువులకు చెక్ పెట్టాలని ప్రజలను కోరారు.స్థానికులు కూడా ఈ ప్రయత్నాన్ని అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా జరగాలని అభిప్రాయపడ్డారు.







# పదవ తరగతి తర్వాత అనాథలకు దిక్కు లేదు

## వి.యం. హోంలో కళాశాలల ఏర్పాటు చేయాలని బిహెచ్ఎస్ఎస్ విజ్ఞప్తి

**సమయజ్యోతి, హైదరాబాద్, సరూర్‌నగర్:**

విక్టోరియా మెమోరియల్ హోమ్ (వి.యం. హోమ్), కోఠపేట్‌లో ఇంటర్, డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలలు హాస్టల్ సౌకర్యాలతో ఏర్పాటు చేయాలని అనాథ పిల్లల భవిష్యత్తు కోసం బాలల హక్కుల సంక్షేమ సంఘం (బిహెచ్ఎస్ఎస్) ముఖ్యమంత్రిని కోరింది.అనేక దశాబ్దాలుగా వి.యం. హోంలో తల్లిదండ్రులు లేని వందలాది మంది అనాథ పిల్లలకు పదవ తరగతి వరకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉచిత విద్య అందిస్తున్నారు. అయితే, పదవ తరగతి పూర్తి అయిన తర్వాత ఈ పిల్లలను హోమ్ నుండి బయటకు పంపించడంతో వీరికి ఆశ్రయం లేకుండా పోతుంది. తల్లిదండ్రులు లేకపోవడంతోపాటు హోమ్‌లోనే ఇంటర్, డిగ్రీ కళాశాలలు లేకపోవడం వల్ల వీరు ఉన్నత చదువులు కొనసాగించలేక నిరాశ్రయ స్థితిలో పడుతున్నారు. ఫలితంగా, పలువురు విద్యను ఆపివేసి బాల కార్మికులుగా మారే పరిస్థితి ఎదుర్కొంటున్నారు.వి.యం. హోమ్ చారిత్రక ప్రదేశమని, విస్తారమైన మైదానం, సమృద్ధిగా భూమి ఉన్నదని, ఇక్కడ ఇంటర్, డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయడం పూర్తిగా సాధ్యమని సంఘం పేర్కొంది. అదనంగా వృత్తి విద్యా కోర్సులను కూడా ప్రారంభిస్తే, అనాథ పిల్లలకు ఉపాధి అవకాశాలు లభించి భవిష్యత్తు బలపడుతుందని తెలియజేసింది.ఈ నేపథ్యంలో బిహెచ్ఎస్ఎస్ ప్రతినిధులు ప్రొఫెసర్ కొదండరాం, మాజీ ఎంపీ, కాంగ్రెస్ నేత మధు యాస్కీని కలిసి ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు."వి.యం. హోంలో ఉన్నత విద్యా సౌకర్యాలను ఏర్పాటు చేస్తే, ఇక్కడ పదవ తరగతి పూర్తిచేసిన పిల్లలు రోడ్డుపైకి రాకుండా, తమ విద్యను కొనసాగించి సమాజానికి ఉపయోగపడతారు," అని బిహెచ్ఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ తెలిపారు.





# వినాయకుని సన్నిధానంలో కుంకుమ పూజలు

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో శుక్రవారం విఘ్నేశ్వర యూత్ గణేష్ నవరాత్రి ఉత్సవాలు 16వ వార్షికోత్సవం సందర్భంగా గూడెం బ్రహ్మ శ్రీ రాజురి సద్గుణాచార్యులు ఆధ్వర్యంలో మహిళలు పూజలు కుంకుమ పూజలు నిర్వహించారు. నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో యువత అధ్యక్షులు లింగంపల్లి బాలకృష్ణ, ఉపాధ్యక్షులు రాజూరి అజయ్ కుమార్, కోశాధికారి అవునూరి అజయ్ కుమార్, ప్రదాన కార్య దర్శి లింగంపల్లి రాజు, సభ్యులు లింగంపల్లి స్వామి, అల్వాలా పవన్ కళ్యాణ్, అల్వాలా అను కుమార్, సోమిరెడ్డి యువతేజ, కొత్త సిద్దు, మండోజు నితిన్,తిప్పవరం వంశీ, లచ్చపేట ఆకాష్ పాల్గొన్నారు.



# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం విశ్రాంత ఉద్యోగులు

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రామచంద్రాపురం మండల శాఖ బీరంగూడలోని మండల శాఖ కార్యాలయంలో భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భముగ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులైన గుండం మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు ఈ కార్యక్రమంలో మండల శాఖ పూర్వాధ్యక్షులు ప్రస్తుత గౌరావాధ్యక్షులైన శంకరం గౌడ్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి సియచ్ రాములు ఆర్థిక కార్యదర్శి బస్వరాజ్ అసోసియేట్ అధ్యక్షులు మధుసూదన శర్మ ఉపాధ్యక్షులైన ప్రవీణా రెడ్డి సంయుక్త కార్యదర్శి విఠలాచారి ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రకాశ్ ప్రచార కార్యదర్శి పోచయ్య జిల్లా కౌన్సిలర్ మనోహర్ మాజి ఉపాధ్యక్షులైన విశ్వనాథ రావు మాజి ఆర్గనైజింగ్ కార్యదర్శి రామచంద్రయ్య నర్సింలు రాఘవేంద్రాచారి నర్సయ్య అంజయ్య జగ్గా రెడ్డి విజయ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాజీ రాష్ట్రపతి ఆదర్శ ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూల వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భముగ వక్తలు మాట్లాడుతు విద్యారంగంలో విశేష అనుభవం గడించి విద్యార్థులను జాతి నిర్మాతలుగా తీర్చిదిద్ది యావత్ దేశానికి ఆదర్శ ఉపాధ్యాయులుగా నిలచి నేడు దేశ వ్యాప్తంగా ఉపాధ్యాయులకు సముచిత స్థానం కల్పించిన సర్వేపల్లి రాధాకృష్ణ ఆదర్శ నీయుడని విద్యారంగానికి దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు బస్వరాజ్ మధుసూదన శర్మ ప్రవీణా రెడ్డి విఠలాచారి ప్రకాశ్ విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు అనంతరం రాంచంద్రా పురం కార్పోరేటర్ శ్రీమతి బూరుగడ్డ పుష్ప నగేష్ ని రాంచంద్రారెడ్డి నగర్ లోని కార్పోరేటర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాంచంద్రాపురం మండలశాఖ నూతన నియామక కార్యవర్గానికి కార్పోరేటర్ బూరుగడ్డ పుష్ప నగేశ్ అభినందనలు తెలిపారు

# మండల రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం మండల రిటైర్డ్ ఉద్యోగుల సంఘము నూతన కార్యవర్గము ఏర్పాటు అయింది. అధ్యక్షులుగా కే గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పప్పుల తుకారాం గాంధీ, కోశాధికారిగా పీ.బాల ఎల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులుగా అక్కపల్లి రామచంద్ర గౌడ్, ఉపాధ్యక్షుడిగా కొండం మధుసూదన్ రెడ్డి, జూకంటి లింగారావు, సంయుక్త కార్యదర్శిగా పిట్ల విట్టల్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నందేల్లి ప్రభాకర్ రావు, ప్రచార కార్యదర్శిగా వడ్లకొండ చంద్రం, జిల్లా కౌన్సిలర్ గా కరెడ్ల ఎల్లారెడ్డి ఏకగ్రీవంగా ఎంపికవగా, వారిని అభినందించారు.




# కైలాష్ టెక్డి ఆలయాన్ని దర్శించుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 06

బజార్ హత్నూర్ బోథ్

బోథ్ మండలంలోని మహారాష్ట్ర సరిహద్దుల్లో గల ప్రసిద్ధి గాంచిన శ్రీ నర్మదేశ్వర ఆలయాన్ని నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా లింబా మహారాజ్ ఆశీర్వాదం తీసుకున్నారు వీరి వెంట మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, ఎలుక రాజు, రాథోడ్ సజన్, రూప్చంద్, బాబు సింగ్, రాం, ప్రవీణ్ దేవేందర్ రెడ్డి, సకేశ్ తదితరులు పాల్గొన్నారు

# కలెక్టర్ చేతుల మీదుగా

## ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు... అవార్డు అందుకున్న నలుగురు ఉపాధ్యాయులు...

సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణ పేట జిల్లా

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యాశాఖ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాలో కృష్ణ మండలానికి చెందిన నలుగురు ఉపాధ్యాయులను ఎంపిక చేశారు. ఎంపికైన వారిలో మాధవి స్కూల్ అసిస్టెంట్ (మ్యాథ్స్) జడ్పిహెచ్ఎస్ ముడుమాల్, చంద్రశేఖర్ స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్) జెడ్పిహెచ్ఎస్ గుడెబల్లూర్, కుర్సీదా ఎస్జిటి కన్నడ మీడియం గురుజాల, దేవేంద్రమ్మ ఎస్జీటీ కన్నడ మీడియం కృష్ణ, వీరికి శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డును అందుకున్నారు. అదేవిధంగా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా కె. నర్సిములు కూస్నీ ఎంపికయ్యారు. ఉత్తమ సేవలకు అత్యుత్తమ ప్రోత్సాహం పొందిన శుభ సందర్భంగా అవార్డు అందుకున్న ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ మరియు పిఆర్టియు శాఖ తరపున శుభాకాంక్షలు తెలిపారు.



# రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం

మిలాద్ ఉన్ నబి పురస్కరించుకొని ఇస్నాపూర్ మున్సిపాలిటీలో మేరా ఇండియా సోషల్ సర్వీస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని పటాన్చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు సమాజ సేవలో మేరా ఇండియా సోషల్ సర్వీస్ సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను ఆయన అభినందించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి వెంకట్ రెడ్డి శ్రీశైలం మల్లారెడ్డి శోభ కృష్ణారెడ్డి అంజిరెడ్డి శ్రీనివాస్ మేరాజ్ ఖాన్ స్వచ్ఛంద సంస్థ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు



# శ్రీవాణి హైస్కూల్లో ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు.

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆత్మకూరు వనపర్తి జిల్లా.

సమాజానికివెలుగురేఖలుఉపాధ్యాయులు,విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు గురువులు ప్రిన్సిపాల్ అన్నారు.ఆత్మకూరు పట్టణంలోని శ్రీవాణి హై స్కూల్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లతా, గంగాధర్, ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల 10వ.తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులను ఆత్మీయంగా సన్మానించుకొని,వారికి గురుదక్షిణగా తీపి జ్ఞాపకాలకు గుర్తుగా మెమొంటోను, ఫోటో ఫ్రేమ్ ను అందించారు. పాఠశాల ఉపాధ్యాయులకు క్రీడలు నిర్వహించి వారితో విద్యార్థులు కూడా మమేకమే ఆనందోత్సవాలతో కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఉపాధ్యాయుల యొక్క ఫోటోలను,కార్యక్రమాలను వీడియో రూపంలో చేసి స్మార్ట్ డిజిటల్ టీవీ ద్వారా విద్యార్థుల ముందు ప్రదర్శన చేసి ఉపాధ్యాయులందరినీ ఆనందపరిచారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గురువు అంటే విద్యార్థుల్లో ఉండే అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించేవారు గురువులు. ఈనాటి ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా 1962 నుంచి జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం మొదలైందని గుర్తు చేశారు. మంచి సమాజాన్ని నిర్మించడంలో గురువులదే కీలకమైన బాధ్యత ఉంటుందని గుర్తు చేశారు. ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.





# సీఎం చేతుల మీదుగా లెక్చరర్ సూరజ్ కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 06 బజార్ హత్నూర్

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో హిందీ జూనియర్ లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్న చోపాడే సూరజ్ రాష్ట్ర ఉత్తమ లెక్చరర్ గా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం మధుర లబాన సమాజానికి ఎంతో గర్వకారణమని, వారిని చూసి తాము ఎంతో గర్విస్తున్నామని ఈ సందర్భంగా వారికి సమస్త సమాజం తరపున హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని మధుర లబాన సమాజ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు సాబ్లే అమర్ సింగ్ తెలిపారు.

# వినాయకుడి ప్రత్యేక పూజలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి దంపతులు

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం

వినాయక నవరాత్రుల్లో భాగంగా సంగారెడ్డి జిల్లా రుద్రారం ప్రసిద్ధ శ్రీ గణేష్ గడ్డ ఆలయంలో కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అంజిరెడ్డి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ మేరకు ఆలయ ఈవో లావణ్య ఆలయ అర్చకులు పెద్దలు ఎమ్మెల్సీ అంజిరెడ్డి దంపతులను సాదరంగా ఆహ్వానించారు ఆ విఘ్నేశ్వరుడి దయతో అందరూ సుఖశాంతులతో సంతోషంగా ఉండాలని కోరుకున్నామని అంజిరెడ్డి దంపతులు తెలిపారు



# దండియా, కోలాటల మధ్య గణేశుని శోభాయాత్ర

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ




గణేష్ నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం బాల్కొండ మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల గణేష్ విగ్రహానికి దండియా, కోలాటల మధ్య ఊరేగింపు, నిమజ్జనం నిర్వహించారు. గణపతి విగ్రహాన్ని ఊరేగింపు గా తీసుకొని పెద్ద చెరువు లో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రవి, విగ్నేశ్వర్, ప్రిన్సిపాల్ విజయ్ కర్తన్, పాఠశాల పర్యవేక్షకుడు రాజేందర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోతాను

### చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్.

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.

తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న చేనేత కార్మికుల సమస్యలపై అమరచింత వారి యొక్క స్థితిగతులు తెలుసుకోవడానికి చేనేత కార్మికుల తో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయం లో చేనేత కార్మికులతో సమావేశం కావడం జరిగింది. దేవరకొండ లచ్చన్న, మహంకాళి సులోచన రాష్ట్ర చేనేత అవార్డు గ్రహీతలకు శాలువాతో చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ సన్మానం చేశారు.తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ ప్రధాన కార్యదర్శి మ్యడం రామకృష్ణ మాట్లాడుతూ అమరచింత గ్రామంలో ఉన్న చేనేత మగ్గాలు గురించి కార్మికులతో చర్చించడం జరిగింది. చేనేత సమస్యలపై చేనేత కార్మికుల వారు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నారు. చేనేత కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు చేనేత కార్మికుల పద్మశాలి సంఘం అధ్యక్షులు పారుపల్లి సత్యన్న, ప్రధాన కార్యదర్శి జన్ను నాగరాజు కమిటీ సభ్యులు, కుల పెద్దలు పారుపల్లి చింతన్న, సిల్వరి రాములు, లడ్డు సత్తి, పగుడాకుల కురుమన్న, ఎనుగంటి వెంకటేష్ వేణు సతీష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఫార్మసీ అధికారికి స్వగ్రామస్తుల సన్మానం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

జగిత్యాల జిల్లా ఫార్మసీ అధికారిగా ప్రమోషన్ పై వెళ్తున్న బాల్కొండ మండల వాస్తవ్యులు, జక్కుల ధర్మపురికి శుక్రవారం బాల్కొండ శ్రీ దాసాంజనేయ ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో బలరాం సింగ్, బిబిసి సాయిలు, తోట చిన్నయ్య, భూసం కృష్ణ, నరేందర్ , హనుమాన్ సింగ్, అనుప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## హెచ్ఎంఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీగా వెల్ది సుదర్శన్ నియామకం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి




మందమర్రికి చెందిన వెల్ది సుదర్శన్ ను హెచ్ఎంఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ గా హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ నియమించినట్లు శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ సింగరేణిలో హెచ్ఎంఎస్ బలోపేతానికి కృషి చేస్తానని సింగరేణి సంస్థకు గత ఆర్థిక సంవత్సరం 2024-25 వచ్చిన వాస్తవ లాభాలను సింగరేణి సంస్థ వెంటనే బహిర్గతం చేయాలని, ఎలాంటి కోత లేకుండా 40 శాతం ఉద్యోగులకు వాటా పంచాలని అన్నారు. ప్రభుత్వం సింగరేణి నిధ్యుత్ సంస్థ కు చెల్లించవలసిన బకాయిలను వెంటనే చెల్లించే విధంగా కోల్ బెల్ట్ ప్రాంత శాసనసభ్యులు చొరవ చేసుకోవాలని కోరారు. సింగరేణి యజమాన్యం బొగ్గు ఉత్పత్తి పైనే దృష్టి పెట్టకుండా ఉద్యోగుల రక్షణ విషయంలో దృష్టి పెట్టాలని కోరారు అదేవిధంగా మహిళా ఉద్యోగులకు కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నాపై నమ్మకంతో పదవి బాధ్యతలు ఇచ్చిన రియాజ్ అహ్మద్, తిప్పారపు సారయ్య నమ్మకాలని నా వంతుగా కృషి చేస్తానని అన్నారు. అంతేగాక కార్మిక సమస్యల పోరాటాలకు రియాజ్ అహ్మద్ నాయకత్వంలో కార్మికులను చైతన్య పరిచి సిద్ధం చేస్తానని అన్నారు.

# గట్టి బందోబస్తు మధ్య గణేష్ నిమజ్జనం : ఎస్పీ డా జి.జానకి షర్మిల

సమయజ్యోతి న్యూస్,

నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్ 05



నిర్మల్ పట్టణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్రను శాంతియుత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. దీంట్లో భాగంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ నిమజ్జన ఏర్పాట్లను ఏఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్, పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఆర్ ఐ రామ్ నిరంజన్ రావ్ (అడ్మిన్) లతో కలిసి పర్యవేక్షించారు. అలాగే నిమజ్జన ఘాట్ల వద్ద ఉన్న స్విమ్మర్లతో, క్రేన్ ఆపరేటర్లతో మాట్లాడారు. ఒక విగ్రహానికి పూజలు చేసి నిమజ్జనాన్ని స్వయంగా పరిశీలించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద,నిమజ్జన ఘాట్ల వద్ద 180 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని నేరుగా కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేయడం జరిగింది.ప్రతి కదలికపై డేగ కన్ను వేసి పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలను నియమించారు. మొత్తం 508 మంది పోలీసు సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా బందోబస్తు ఏర్పాటు చేయగా, ఇందులో జిల్లా ఎస్పీ తో పాటు, ఒక అడిషనల్ ఎస్పీ, ఇద్దరు ఏ ఎస్పీ లు,11 మంది ఇన్స్పెక్టర్లు,31 మంది ఎస్ఐ లు,106 మంది ఏ ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్స్,323 మంది కానిస్టేబుల్స్,31 మంది మహిళా పోలీసులు ఉన్నారు.రూట్‌మ్యాప్ ప్రకారం ప్రతి మలుపు వద్ద అదనపు సిబ్బందిని నియమించారు.శోభాయాత్ర మార్గంలో ధార్మిక స్థలాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకున్నారు. డీజే సౌండ్ వ్యవహారంలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన హైకోర్టు నియమ నిబంధనల ప్రకారమే వినియోగించుకోవాలని హెచ్చరించారు. ఆదేశాలు ఉల్లంఘించినవారిపై చట్ట పరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.నిమజ్జన శోభాయాత్రలో ప్రజల భద్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నామని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు. ప్రజలు పోలీసులు ఇచ్చిన సూచనలను పాటించి, శాంతియుత వాతావరణంలో గణేష్ నిమజ్జన ఉత్సవాలను విజయవంతం చేయాలని తెలియజేశారు.

## అమరచింత లో ఘనంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు.

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.

అమరచింత మండల కేంద్రం లోమహమ్మద్ ప్రవక్త జయంతిని పురస్కరించుకొని మిలాద్ ఉన్ నబి వేడుకలను శుక్రవారం అమరచింత మండల కేంద్రంలో ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని మమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా జామియా మసీదులో మౌలానా అల్తాబేగ్ మహమ్మద్ ప్రవక్త గురించి బోధించారు. మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో మనమందరం నడుచుకోవాలని అన్నారు. మజీద్ లో ప్రత్యేక ప్రార్థనలుచేశారు. అనంతరం జామియా మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎస్ ఎం. అయూబ్ ఖాన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం6:30 గంటలకు పట్టణంలోని చండూల్ బీడీ ఫ్యాక్టరీ పక్కన ఉన్న మౌలాలి పీర్ల మసీదు ఆవరణలో ఈద్ మిలాద్ ఉన్ నబి వేడుకలను ముస్లింలు పెద్దఎత్తున తరలి వచ్చి ఘనంగా జరుపుకున్నారు. మహమ్మద్ ప్రవక్త యొక్క కేసరాలను భక్తులకు ప్రదర్శించేటట్లు ఏర్పాటు చేశారు. ముస్లిం మహిళలు, యువకులు, పెద్దలు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ వేడుకల కార్యనిర్వాహకులు ఇబ్రహీం, ఖయ్యూం, మైనద్దిన్ ఆధ్వర్యంలో జరిపారు. ముస్లిం పెద్దలు అల్తాఫ్ మౌలానా, ఫరీద్, సయ్యద్ కలాం, ఖాజా హుస్సేన్, రఫీ, ఖయ్యూం, మైమూద్, తౌఫిక్, ఎండి రఫీ, ఖాసిం, హెూటల్ నబి, పాష,అషు సర్దార్ నిమ్మకాయల అల్లి పాషా, చికెన్ నిసార్, మైకుల మహమూద్, డీజే మహిమూద్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదానం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో శుక్రవారం అయ్యప్ప మాస పూజా సందర్భంగా అయ్యప్ప భక్తులు తోడుపునూరి విశ్వనాథం వారి కుమారులు ఇండెన్ గ్యాస్, పాండురంగ ఫిల్లింగ్ స్టేషన్ ప్రసాద్, రాధాకృష్ణ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సిహెచ్ కిషన్, అర్చకులు జోషి గణేష్ మహారాజ్, మెడికల్ నరేందర్, కోటగిరి రమేష్, అంబటి నవీన్, శ్రీకర్ పాల్గొన్నారు.



## ఎల్లయ్య మరణం కార్మిక రంగానికి తీరని లోటు - ఎమ్మెల్యే జిఎంఆర్

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం

కార్మిక నాయకుడు తెలంగాణ ఉద్యమకారుడు ఎల్లయ్య మరణం కార్మిక రంగానికి తీరని లోటని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు ఎల్లయ్య మరణ వార్త తెలిసిన వెంటనే అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని కృష్ణారెడ్డిపేట గ్రామ పరిధిలో గల ఎల్లయ్య నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి ఘన నివాళులు అర్పించారు బిహెచ్ఎల్ తో పాటు వివిధ పరిశ్రమల్లో కార్మికుల సంక్షేమం హక్కుల కోసం తుదికంటూ పోరాడిన మహెూన్నత నాయకుడు ఎల్లయ్య అని కొనియాడారు ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని అన్నారు భగవంతుడు వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు కుటుంబ సభ్యులకు అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు



## చేపల బొలెరో -లారీ డి

### బొలెరో డ్రైవర్ శ్రీనివాస్ కు గాయాలు....

సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణ పేట జిల్లా

మక్తల్ నుండి రాయిచూర్ వెళ్తున్న బొలెరో హిందూపూర్ వైపు వెళుతున్న లారీ ఎదురెదురుగా ఢీకొనడం జరిగింది.బొలెరో వాహన డ్రైవర్ కు తీవ్ర గాయాలు కాగా పోలీస్ లు ఆసుపత్రికి తరలించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం అందాజా మూడు గంటల సమయంలో మక్తల్ నుంచి రాయచూరుకు వెళుతున్న కెఏ 36 సి 2747 డ్రైవర్ శ్రీనివాస్ అతివేగంగా ఆజాగ్రత్తగా వెళ్తు హిందూపూర్ వైపు వెళుతున్న లారీ డ్రైవర్ జ్యోతి రామ్ నాయక్ బెలగం కర్ణాటక యొక్క లారీ నెంబరు కెఏ 22ఏ ఏ 5139 ఎదురెదురు ఢీకొనగా బొలెరో వాహనం రోడ్డుపై పల్టీ పడగా బొలెరో వాహనం లో ఉన్న చేపలన్ని చెల్లాచెదురుగా పడిపోయాయి.లారీ ముందు భాగం లారీ బాడీ డామేజ్ అయినది అని తెలిపారు.లారీ డ్రైవర్ జ్యోతి రామ్ నాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు కృష్ణ ఎస్సై నవీద్ తెలిపినారు.






# నిజాయితీని చాటుకున్న ముస్లిం యువకులు

సమయజ్యోతి న్యూస్, నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్ 05.

నిర్మల్ పట్టణంలోని గాజులపేట కు చెందిన ఎం.ఏ.మలిక్, తౌహిద్ లు నిజాయితీని చాటుకున్నారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని బయలు బజార్ నుండి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఐఫోన్ ప్రో 14 లభించింది. ద్యాగవాడ కు చెందిన సుధా చరణ్ కు సంబంధించిందిగా తెలుసుకొని ఎ.ఎస్.పి రాజేష్ మీనా ఆధ్వర్యంలో బాధితుడికి అందజేశారు. ఇందులో మహమ్మద్ ఆరిఫ్ ఉండగా ఏఎస్పి వారిని అభినందించారు.

# ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు

## అన్ని ఏర్పాటలు పూర్తి చేసిన గ్రామ పంచాయతీ అధికారులు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ, నవరాత్రులు నియమనిష్ఠలతో విశేష పూజలు చేసిన గణపయ్యకు భక్తులు వెళ్ళిరావయ్యా.. గణపయ్య అంటూ వీడ్కోలు పలికారు. బాల్కొండ మండల కేంద్రంలో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జనాలు చేశారు. యువకులు డాన్సులు, నృత్యాలు,భజనలతో గణపయ్యకు బై బై చెప్పి స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేపట్టారు. ఎలాంటి ఆవాచన సంఘటనలు జరగకుండా బాల్కొండ పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. పంచాయతీ సెక్రటరీ రజనీకాంత్ రెడ్డి గ్రామంలోని అన్ని రోడ్లకు విద్యుత్ అలంకరణ త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేశారు, విద్యుత్ అధికారులు విద్యుత్ అంతర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు, ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు





# మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ప్రత్యేక రక్తదాన శిబిరం విజయవంతం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

మిలాద్ ఉన్ నబి సందర్భంగా శుక్రవారం రోజు ఆదిలాబాద్ యువకులు ఉర్దూ ఘర్ షాదీఖానా,పుత్లిబౌలి లో రక్తదాన శిబిరంను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా హాజరై రక్తదానం చేసిన వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.కార్యక్రమానికి డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్,రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్,మైనారిటీల సంక్షేమ అధికారి కలీం హాజరయ్యారు.ముందుగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆవరణలో మొక్క నాటారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 140 యూనిట్ల రక్తం సేకరించడం జరిగిందనీ,సేకరించిన రక్తం ప్రభుత్వ రక్త బ్యాంక్ (రిమ్స్,ఆదిలాబాద్) కు అందజేయడం జరుగుతుందనీ,తద్వారా అవసరమైన సమయంలో ప్రాణాలను రక్షించవచ్చునని అన్నారు.ఈ కార్యక్రమాన్ని ఆర్ఫాత్ అహ్మద్ ఖాన్ కన్వీనర్గా,ఆమెర్ పటేల్ కో-కన్వీనర్గా నిర్వహించారు.అలాగే మక్దూమ్ సిద్దిఖీ,అబ్రార్ అహ్మద్,ఇర్షాద్ వారి మొత్తం బృంద నాయకత్వంలో చురుకైన పాత్ర పోషించారు.

# ప్రధానమంత్రి జన్ మన్ యోజన కింద లబ్ధిదారులకు ఇండ్ల మంజూరి పత్రాల పంపిణీ

## పాల్గొన్న ఎంపీ నగేష్,ఎమ్మెల్యే పాయల్ శంకర్,జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ప్రధానమంత్రి జన్ మన్ యోజన కింద ఇళ్ల మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసిన ఎంపీ జి నగేష్,ఎమ్మెల్యే పాయల్ శంకర్,జిల్లా కలెక్టర్ రాజర్షి షా,డీసీసీబీ చైర్మన్ భోజారెడ్డి,గ్రంథాలయ చైర్మేన్.ఆదిలాబాద్ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం పివిటిజీ లకు ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు.జిల్లా కేంద్రంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రధానమంత్రి జన్ మన్ యోజన కింద గిరిజనులకు (పివిటిజిస్) మంజూరైన ఇళ్లకు సంబంధించిన మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపి,ఎంఎల్ఏ, జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథులుగా పాల్గొని లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు,పలు గ్రామాల పీవీటీజీ లబ్ధిదారులు పాల్గొన్నారు.ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ద్వారా గిరిజనుల జీవిత స్థాయిని మెరుగుపర్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జన్ మన్ యోజన కింద ఈ ఇళ్ల మంజూరుతో పలు కుటుంబాలు నివాస సమస్య నుండి ఉపశమనం పొందనున్నాయని అన్నారు.ఆదిలాబాద్ నియోజకవర్గానికి చెందిన పీవీటీజీ లబ్ధిదారులకు మొత్తం 359 ఇళ్ల మంజూరు ఉత్తర్వులు జారీ చేయబడినవి.



# ప్రధాని మోడీతో లోకేశ్ భేటీ

## ఎపి ప్రాజెక్టులపై మరోమారు చర్చ

## పెట్టుబడుల ఆకర్షణకు సహకరించాలని వినతి

**న్యూఢిల్లీ,సెప్టెంబర్5(సమయజ్యోతి):**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ- శాఖల మంత్రి నారా లోకేష్ ప్రధానమంత్రి నరేంద్రమోదీతో శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. 45 నిమిషాలపాటు ఈ భేటీ- కొనసాగింది. ఈ సందర్భంగా యోగాంధ్ర టేబుల్ బుక్ను ఆవిష్కరించారు ప్రధానమంత్రి మోదీ. ఏపీకి కేంద్ర ప్రభుత్వ సాయం, పెండింగ్ ప్రాజెక్టులు, కేంద్ర పథకాల అమలు, తాజా రాజకీయ పరిస్థితులపై ప్రధానితో చర్చించారు లోకేష్. జీఎస్టీ స్లాబ్ల హేతుబద్ధీకరణ, సంస్కరణల అమలుపై ప్రధాని మోదీకి లోకేష్ అభినందనలు తెలిపారు. ప్రత్యేకించి విద్యారంగంలో ఉపయోగించే పలు రకాల వస్తువులపై పన్ను తగ్గించినందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు మంత్రి లోకేష్. ఏపీలో పెట్టు-బడులు, పరిశ్రమల స్థాపన, సింగపూర్లో ఏపీ బృందం పర్యటన వివరాలను ప్రధానికి వివరించారు. ఆంధ్రప్రదేశ్లో సెమీకండక్టర్ యూనిట్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు సహకారం అందించాలని ప్రధానిని లోకేశ్ కోరారు. రాష్ట్రంలో ఐటీ-, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల స్థాపనకు చేయూత అందించాలని విజ్ఞప్తి చేశారు. విద్యాప్రమాణాల మెరుగుదలకు రాష్ట్ర విద్యారంగంలో అనేక సంస్కరణలు అమలు చేస్తున్నామని.. ఉన్నతవిద్యలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు సహకారం అందించాలని కోరారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 15నెలలుగా కేంద్రం సహకారంతో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా అమలు చేస్తున్నామని చెప్పారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా దేశంలోని కోట్లాది పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగించిన ప్రధాని మోదీకి మంత్రి లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో గత కొంతకాలంగా నెలకొన్న వివిధ పరిణామాలను ఆయన వివరించారు. ప్రధాని స్పందిస్తూ.. రాష్ట్రాభివృద్ధికి అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు. యోగాంధ్ర నిర్వహణపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్ను ఈ సందర్భంగా ప్రధానికి లోకేశ్ బహుకరించారు. మే 17న తన సతీమణి నారా బ్రాహ్మణి, కుమారుడు దేవాంశ్లతో మోదీని కలిసిన లోకేశ్.. నాలుగు నెలల వ్యవధిలో మళ్లీ ప్రధానమంత్రిని కలవడం విశేషం.

# జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎం పి. గోడం నగేష్ సన్మానించిన బీ జే పీ నాయకులు

**సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 05 బజార్ హత్నూర్**

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువుగారైన ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ ని అప్పటి ఉపాధ్యాయ గురువుగా వారిని నాణం రమణ దేగమ శాలువాతో సన్మానించారు, గోడం నగేష్ రాజకీయలకు రాక ముందు ఉపాధ్యాయునిగ పని చేశారు అనంతరం అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ కి శాలువాతో సన్మానించారు. ఇచ్చోడ మండలంలోని గుండాల గ్రామానికి చెందిన అభిమానులు కలిసి శాలువతో సత్కరించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాయకులు బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటిపల్లి రాజు, అశోక్ ముస్తాపురే, బోథ్ బజార్ హత్నూర్ పిఎసిఎస్ చైర్మన్ కదం ప్రశాంత్ వెంకన్న, రాజేశ్వర్ రెడ్డి చంద్రకాంత్, కృష్ణ కుమార్, మెస్రం తుకారాం, భోజన్న రాజేశ్వర్ వామన్ పాటిల్, సజ్జాద్ తదితరులు ఉన్నారు.



# ఆరోగ్య ఉపకేంద్రం కిటికీ అద్దాల ధ్వంసం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రం ఇందిరమ్మ కాలనీ ఆరోగ్య ఉపకేంద్రం కిటికీ అద్దాలను గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయడం పట్ల సిబ్బంది ఆందోళన వ్యక్తపరిచారు. నిందితులను గుర్తించి వారిపై చర్య తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొందరు మద్యం సేవించి కిటికీ అద్దాలను రాళ్లతో కొట్టి, ధ్వంసం చేసినట్లుగా కాలనీ వాసులు భావిస్తున్నారు.



# నేటి నిమజ్జనం కోసం అర్ధరాత్రి వరకు మెట్రో

## మధ్యాహ్నం కల్లా ఖైరతాబాద్ గణేశ్ నిమజ్జనం

**హైదరాబాద్,సెప్టెంబర్5(సమయజ్యోతి):**

గణేశ్ నిమజ్జన ఉత్సవాల సందర్భంగా ప్రయాణికులకు హైదరాబాద్ మెట్రో శుభవార్త చెప్పింది. అన్ని మెట్రో స్టేషన్ల నుంచి శనివారం ఉదయం 6 నుంచి అర్ధరాత్రి ఒంటి గంట వరకు సర్వీసులు అందుబాటులో ఉంటాయని తెలిపింది. దీంతో నిమజ్జనాన్ని చూసేందుకు నగరంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు మేలు కలగనుంది. ఇదిలావుంటే మధ్యాహ్నం ఒంటి గంట లోపు ఖైరతాబాద్ వినాయకుడి నిమజ్జనం పూర్తవుతుందని హైదరాబాద్ సీపీ సివి ఆనంద్ వెల్లడించారు. గణేశ్ ఉత్సవాలకు సంబంధించి గత 20 రోజులుగా వివిధ ప్రభుత్వ శాఖలతో కలిసి సమావేశాలు ఏర్పాటు- చేశామని హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. వినాయక నిమజ్జనాలకు సంబంధించి చెరువులను అన్నింటినీ పరిశీలించినట్లు- చెప్పారు. రేపటి నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు- పూర్తి చేసినట్లు- వివరించారు. ట్యాంక్ బండ్, హుస్సేన్ సాగర్, ఎన్టీఆర్ ఘాట్ వద్ద 40 క్రేన్లు ఏర్పాటు- చేశాం. పోలీసుల సూచనలు మేరకు మండపాల నుంచి వెళ్లాలి. వాహనాలు, విగ్రహాలు ఎత్తు ఎక్కువగా ఉంటే పోలీసుల అనుమతితో నిమజ్జనానికి తీసుకెళ్లాలి. హైదరాబాద్లో ప్రతి ఏరియాపై మ్యాప్ వేసుకొని రూట్స్ డిసైడ్ చేశాం. మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు అనుసరించాలి. రోడ్లపై డైవర్షన్ ఉన్న చోట్ల బారికేడ్లు ఏర్పాటు- చేశాం. శనివారం మధ్యాహ్నం ఒంటి గంట లోపు ఖైరతాబాద్ వినాయకుడి నిమజ్జనం పూర్తి చేస్తాం. మండప నిర్వాహకులు తొందరగా బయలుదేరి రావాలి. 29 వేల మందితో పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నాం. శనివారం సుమారు 50వేల విగ్రహాల నిమజ్జనాలు జరుగుతాయని సీవీ ఆనంద్ తెలిపారు. నివారం హైదరాబాద్లో జరిగే గణేశ్ నిమజ్జనాలకు ఏర్పాట్లు- పూర్తి చేసినట్లు- భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి శశిధర్ తెలిపారు. 34 ప్రధాన చెరువులు, 64 ప్రాంతాల్లో నిమజ్జన ఏర్పాట్లు- చేసినట్లు- చెప్పారు. 40లక్షల మంది భక్తులు పాల్గొని శోభాయాత్ర తిలకిస్తారని వెల్లడించారు. అన్న ప్రసాదాలు, తాగునీటి వసతి, మెడికల్ క్యాంపులు ఏర్పాటు- చేసినట్లు- వివరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా.. పోలీసుల సహకారంతో పని చేస్తామని తెలిపారు.



# ఛత్తీస్‌ఘడ్‌లో మరో ఎన్‌కౌంటర్
## నలుగురు మావోల దుర్మరణం

ఛత్తీస్‌గఢ్,సెప్టెంబర్5(సమయజ్యోతి):

నారాయణపూర్ జిల్లాలో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయి మృతి చెందారు. కాగా, ఈ ఘటన శుక్రవారంఉదయం దంతెవాడ- బీజాపూర్ సరిహద్దు అటవీ ప్రాంతంలో చోటుచేసుకుంది. దంతెవాడ- బీజాపూర్ సరిహద్దుల్లో మావోయిస్టుల కదలికలపై పోలీసులకు సమాచారం అందడంతో ప్రత్యేక దళాలు కూంబింగ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ క్రమంలో రెండు వర్గాలు ఎదురుపడ్డాయి. దీంతో ఇరువైపులా కాల్పులు ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఎదురు కాల్పుల్లో నలుగురు మావోయి మరణించారు. సంఘటనా స్థలంలో ఆయుధాలు, బుల్లెట్లు-, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు భద్రతా దళాలు. ఈ ఎన్‌కౌంటర్ తర్వాత అక్కడ భద్రతను మరింత కట్టు-దిట్టం చేశారు. కాగా, మృతిచెందిన మావోయిస్టుల గుర్తింపు పనులు కొనసాగుతున్నాయి.

# శ్రీలంకలో ఘోర రోడ్డు ప్రమాదం
## బస్సులోయలో పడి 15 మంది దుర్మరణం

కొలంబో,సెప్టెంబర్5(సమయజ్యోతి):

శ్రీలంకలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దాదాపు 30 మంది ప్రయాణీకులతో వెళుతున్న బస్సు కొండపై నుంచి లోయలోకి పడిపోయింది. ఈ ప్రమాదం వల్ల 15 మంది ప్రయాణీకులు మృతి చెందారు. 16 మంది గాయాలపాలయ్యారని శుక్రవారం పోలీసు అధికారి తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి స్థానికి పోలీసు అధికారి తెలిపిన వివరాల ప్రకారం.. 'కొలంబోకి తూర్పున 280 కిలోమీటర్ల దూరంలో వెల్లవాయ పట్టణానికి సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. గురువారం రాత్రి ప్రయాణీకులతో వెళుతున్న బస్సు అదుపుతప్పి లోయలోకి పడిపోవడం వల్ల అక్కడికక్కడే 15 మంది ప్రయాణీకులు మృతి చెందారు. ఐదుగురు చిన్నారులతో సహా 16 మంది గాయాలపాలయ్యారని తెలిపారు. డ్రైవర్ బస్సును అతివేగంతో నడపడంతో అదుపుతప్పి మరొక వాహనాన్ని ఢీకొనడంతో కొండపై నుండి బోల్తాపడి లోయలోకి పడిందని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని చెప్పారు. లోయలో పడిన బస్సు పూర్తిగా ధ్వంసమైనట్లు స్థానిక మీడియా వెల్లడించింది.

# రాజధానికి రాయబరేలిలో హాల్ట్ కల్పించండి
## రైల్వే మంత్రికి రాహుల్ లేఖ

న్యూఢిల్లీ,సెప్టెంబర్5(సమయజ్యోతి):

దిబ్రూఘర్ నుండి న్యూఢిల్లీ వెళ్లే రాజధాని ఎక్స్‌ప్రెస్‌ను రారుబరేలి జంక్షన్‌లో ఆపాలని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ కోరారు. ఈ అంశంపై రాహుల్‌గాంధీ రైల్వేమంత్రి అశ్వినీవైష్ణవ్‌కి లేఖ రాసినట్లు- ఆయన సన్నిహితుడు, అమేథీ ఎంపి కిషోరి లాల్ శర్మ శుక్రవారం ధృవీకరించారు. రైళ్లు రారుబరేలి జంక్షన్‌లో ఆగేలా ఏర్పాటు- చేయాలనే ప్రజల డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకోవాలని ఆయన రైల్వే మంత్రిని కోరారు. రాజధాని ఎక్స్‌ప్రెస్ రారుబరేలి మీదుగా వెళుతుందని, కానీ జంక్షన్‌లో ఆగడం లేదని అన్నారు. తమ ప్రయాణాన్ని సులభతరం చేసేందుకు, ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీకి వెళ్లేందుకు వీలుగా రారుబరేలీ స్టేషన్‌లో ఆగాలని తన నియోజకవర్గం ప్రజలు చాలా కాలంగా కోరుతున్నట్లు- తెలిపారు. ఈ డిమాండ్ చాలా కాలంగా పెండింగ్‌లో ఉందని, ఆమోదించడం ద్వారా తన నియోజకవర్గ ప్రజల ప్రయాణం సులభతరం అవుతుందని అన్నారు.

# దేశంలో తొలి టెస్లా కారు విడుదల
## తొలికారు కొనుగోలు చేసిన మహారాష్ట్ర మంత్రి

ముంబై,సెప్టెంబర్5(సమయజ్యోతి):

భారత్‌లో ఇటీవల కార్యకలాపాలు ప్రారంభించిన విద్యుత్ కార్ల దిగ్గజం టెస్లా తాజాగా తొలి కారును డెలివరీ చేసింది. దేశంలో టెస్లాకు తొలి కస్టమర్‌గా మహారాష్ట్ర రవాణా శాఖ మంత్రి ప్రతాప్ సర్‌నాయక్ నిలిచారు. ముంబైలోని టెస్లా ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో సంస్థ ప్రతినిధులు మోడల్ వై కారు తాళాలను మంత్రికి అందజేశారు. ఈ షోరూమ్‌ను -టె-స్లా జులైలో ప్రారంభించింది. టెస్లా కారును డెలివరీ తీసుకున్న సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇది వ్యక్తిగత అవసరాల కోసం చేసిన కొనుగోలు కాదని తెలిపారు. మహారాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న పర్యావరణహిత లక్ష్యాలకు ప్రతీక అని వ్యాఖ్యానించారు. విద్యుత్ వాహన వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు తాను స్వయంగా కారును డెలివరీ తీసుకున్నట్టు- తెలిపారు. పర్యావరణహిత సుస్థిర రవాణా వ్యవస్థపై అవగాహన కల్పించేందుకు ఈ కారును తన మనవడికి బహుమతిగా ఇవ్వనున్నట్టు- తెలిపారు. రాబోయే పదేళ్లల్లో విద్యుత్ వాహన వినియోగం భారీ స్థాయిలో పెంచాలన్నది మహారాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ దిశగా ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలు ప్రకటించిన విషయాన్ని కూడా ఆయన గుర్తు చేశారు. మహారాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో దాదాపు 5 వేల వరకూ ఈ-బస్సులు ఉన్న విషయాన్ని కూడా ప్రస్తావించారు. ఇక టెస్లా మోడల్ వై కారుకు సంబంధించి రెండు వేరియంట్స్ అందుబాటులో ఉన్నాయి. 60కేడబ్ల్యూహెచ్ ఎల్ఎఫ్‌పీ బ్యాటరీతో కూడిన రియర్ వీల్ డ్రైవ్ వేరియంట్‌ను ఒక్కసారి చార్జ్ చేస్తే గరిష్ఠంగా 500 కిలోమీటర్ల వరకూ ప్రయాణించవచ్చు. మరింత శక్తిమంతమైన బ్యాటరీ కలిగిన లాంగ్ రేంజ్ రియర్ వీల్ డ్రైవ్ వేరియంట్‌తో సింగిల్ చార్జ్‌కు గరిష్ఠంగా 622 కిలోమీటర్లు ప్రయాణించవచ్చు. ఇక -టె-స్లా త్వరలో ఢిల్లీలో మరో షో రూమ్‌ను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది.

# ఖేల్ ఇండియా పోటీలు నిర్వహించాలి- వాకాటి శ్రీహరి

న్యూఢిల్లీ,సెప్టెంబర్5(సమయజ్యోతి):

తెలంగాణలో 'ఖేలో ఇండియా గేమ్స్' నిర్వహించాలని కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయను కోరినట్లు- మంత్రి వాకాటి శ్రీహరి తెలిపారు. గతంలో సీఎం రేవంత్‌రెడ్డి కూడా తెలంగాణలో ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహించాలని కోరినట్లు- చెప్పారు. తెలంగాణలోని వివిధ జిల్లాల్లో ఉన్న స్పోర్ట్స్ స్కూల్స్‌కి ఆర్థికంగా సహాయం చేయాలని, క్రీడా ప్రాంగణాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలతోపాటు- ఆర్థిక సహకారం కూడా అందించాలని కేంద్ర మంత్రిని కోరినట్లు- పేర్కొన్నారు. త్వరలో మూడు రోజుల పాటు- తెలంగాణలో పర్యటిస్తామని కేంద్ర మంత్రి చెప్పినట్లు- మంత్రి వాకాటి తెలిపారు.

# బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతం
## -కామారెడ్డి సభకు భారీగా ఏర్పాట్లు
## -ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంతే సిఎం
## -పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

హైదరాబాద్,సెప్టెంబర్5(సమయజ్యోతి):

బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తున్నట్లు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. కార్యకర్తలను కూడా పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. కామారెడ్డిలో బహిరంగ సభ ఏర్పాటుకు సీఎం ఆదేశాలతో సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోనే ముందుకు వెళ్తాం. ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంత్‌రెడ్డే మళ్లీ సీఎం అవుతారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కలుపుకొని వెళ్తున్నాం. క్రమశిక్షణ విషయంలోనూ ఎక్కడా రాజీపడటం లేదు. కాళేశ్వరంపై సీబీఐ విచారణ నిష్పక్షపాతంగా నిర్వహించాలి. సీబీఐలో కొంత లొసుగులు ఉన్నాయి. అది వాస్తవం అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఈ నెల 15 వ తేదీకి పిసిసి పగ్గాలు చేపట్టి ఏడాది పూర్తి అయిందని, క్రమశిక్షణ విషయంలో కూడా ఎక్కడా రాజీపడలేదని తెలియజేశారు. బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తున్నామని, కార్యకర్తలను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తున్నామని పేర్కొన్నారు. కాళేశ్వరంపై సిబిఐ విచారణ నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. సిబిఐలో కొంత లొసుగులు ఉన్నాయని అది వాస్తవం అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుకు వెళతామని, ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంత్ రెడ్డే మళ్లీ సిఎం అవుతారని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలుగా పవిత్ర అవార్డు స్వీకరణ
## రాష్ట్రపతి చేతుల మీదిగా అందుకున్న టీచర్

సూర్యాపేట,సెప్టెంబర్5(సమయజ్యోతి):

సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బయాలజీ ఉపాధ్యాయురాలు మారం పవిత్ర జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన విషయం తెలిసిందే. 2025 సంవత్సరానికి గాను దేశ వ్యాప్తంగా 44 మంది ఎంపికవగా తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికైన ఏకైక ఉపాధ్యాయురాలు మారం పవిత్ర. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఆమె అవార్డు స్వీకరించారు. అమెరికా వంటి పాశ్చాత్య దేశాల్లో విద్యా విధానం ఎలా ఉందో విద్యార్థులకు స్పష్టంగా అర్థమయ్యేలా చేసేందుకు 'విద్యా వారధి' కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారు. 'విద్యా వారధి' లో స్కూల్ పిల్లలు అమెరికాలోని విద్యార్థులతో ప్రతి అదివారం సాయంత్రం 7 గంటలకు జూమ్ ద్వారా ఇంటరాక్ట్ అవుతారు. అమెరికాలో విద్యా బోధన తీరు, పదో తరగతి, ఇంటర్మీడియట్ తర్వాత ఎటు-వంటి ప్రవేశ పరీక్షలు ఉంటాయి మొదలైన విషయాలను అక్కడి విద్యార్థులతో మాట్లాడి తెలుసుకుంటారు. జీవశాస్త్రంలో ఆమె బోధన వినూత్నంగా ఉంటు-ందని విద్యార్థులు తెలిపారు. ప్రతి పాఠ్యాంశాన్నీ విద్యార్థులకు కళ్లకు కట్టినట్లు- వివరిస్తారు. ప్రయోగాల్లో సాంకేతికతను వినియోగిస్తారు. విద్యార్థులు శ్రద్ధగా వినడంతో పాటు- ప్రయోగాలు చేసేందుకు ఇష్టపడుతుంటారు. 2019లో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు. 2021లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు. టె-క్ మహీంద్ర సైన్స్ అండ్ -టె-క్నాలజీ విభాగం నిర్వహించిన సైన్స్ ఉపాధ్యాయ పోటీల్లో ట్రాన్స్‌ఫార్మింగ్ అవార్డు. 2023లో నేషనల్ సైన్స్ డే సందర్భంగా సారాబాయి టీ-చర్ సైంటిస్ట్ నేషనల్ అవార్డును జమ్మూ కశ్మీర్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రవిశంకర్ చేతుల మీదుగా అందుకున్నారు. 2023-24లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు పొందారు. ప్రస్తుతం 2025లో జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం తడకమళ్ల గ్రామానికి చెందిన మారం పవిత్ర పదో తరగతి వరకు వేములపల్లి, తడకమళ్ల ప్రభుత్వ పాఠశాలల్లో చదివారు. ఇంటర్, డిగ్రీ మిర్యాలగూడలోని ప్రైవేట్ కళాశాలలో చదివారు. చివ్వెంల మండలం గుంపుల తిరుమలగిరికి చెందిన టీ-చర్ నాతాల మన్మథరెడ్డితో ఆమెకు వివాహమైంది. భర్త ప్రోత్సాహంతో బీఈడీ, డీఈడీ పూర్తి చేసి 2008 డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించారు. 2009లో మొదటగా ఆత్మకూర్(ఎస్) మండలం రామన్నగూడెం యూపీఎస్ లో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలిగా విధులు చేపట్టారు. 2012 నుంచి 2015 వరకు గోరెంట్ల జడ్పీహెచ్, ఆ తర్వాత గడ్డిపల్లి జడ్పీహెచ్‌లో, ప్రస్తుతం పెన్‌పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న డాక్టర్ రమేశ్

హైదరాబాద్,సెప్టెంబర్5(సమయజ్యోతి):

నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ- కెమిస్ట్రీ విభాగం సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ దోమల రమేశ్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ ఆవార్డు అందుకున్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి డా.యోగితా రాణా, ఎంజీయూ వీసీ ప్రొ. ఖాజా అల్తాఫ్ హుస్సేన్ చేతుల మీదుగా ఆయన అవార్డును స్వీకరించారు. దీంతో ఆయనకు కుటు-ంబ సభ్యులు, ఎంజీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆకుల రవి, సీఓఈ డాక్టర్ జి.ఉపేందర్‌రెడ్డి, స్పోర్ట్స్ బోర్డు డైరెక్టర్ డా.హరీశ్ కుమార్‌తో పాటు- పలువురు అభినందనలు తెలిపారు.

# గణేశ్ నిమజ్జనంలో అపశృతి
## నిమజ్జనానికి వెళ్లిన యువకుడు మృతి

మెదక్,సెప్టెంబర్5(సమయజ్యోతి):

జిల్లాలో విషాదం చోటు- చేసుకుంది.. జిల్లాలోని హవేలీ ఘనపూర్ తొగిటలో గణేష్ నిమజ్జనానికి వెళ్లిన యువకుడు కుంటలో శవమై తేలాడు. శుక్రవారంజరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. తొగిట గ్రామానికి చెందిన 17 ఏళ్ళ సుధాకర్ అనే యువకుడు శుక్రవారం సాయంత్రం రామస్వామి కుంటలో గణేష్ నిమజ్జనానికి వెళ్ళాడు. నిమజ్జనం అనంతరం కనిపించకుండా పోయాడు. సుధాకర్ కనిపించకుండా పోవడంతో పోలీసులకు సమాచారం అందించారు గణేష్ మండపం నిర్వాహకులు. నిర్వాహకుల సమాచారంలో గాలింపు చేపట్టిన పోలీసులు రామస్వామి కుంటలో సుధాకర్ మృతదేహాన్ని గుర్తించారు. ఈ ఘటనపై మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు హవేలీ ఘనపూర్ పోలీసులు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పోలీసులు. సుధాకర్ మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గణేష్ నిమజ్జనానికి సందడిగా వెళ్లిన కొడుకు తిరిగిరాని లోకాలకు చేరడంతో తీవ్ర దుఃఖంలో మునిగి పోయారు తల్లిదండ్రులు. సుధాకర్ ప్రమాదవశాత్తు కుంటలో పడిపోయాడా లేక ఆత్మహత్య చేసుకునేందుకే కుంటలో దూకాడా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు

# గణేశ్ నిమజ్జనంలో అపశృతి
## ట్రాక్టర్‌ను ఢీకొన్న డిసిఎం..ఇద్దరు మృతి

మహబూబ్‌నగర్,సెప్టెంబర్5(సమయజ్యోతి):

జాతీయ రహదారిపై ముందుగా వెళ్తున్న ట్రాక్టర్‌ను డీసీఎం బలంగా ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వనపర్తి జిల్లా నాచపల్లి గ్రామానికి చెందిన 11 మంది గురువారం అర్ధరాత్రి దాటాక జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం బీచుపల్లి వద్ద ఉన్న కృష్ణా నదిలో వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. తిరుగు ప్రయాణంలో ట్రాక్టర్‌పై గ్రామానికి బయలుదేరారు. ఈక్రమంలో వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రంగాపురం గ్రామ శివారులో డీసీఎం వాహనం వెనక వైపు నుంచి ట్రాక్టర్‌ను బలంగా ఢీకొట్టింది. ట్రాక్టర్ ఇంజిన్‌పై డ్రైవర్ పక్కన కూర్చున్న మండ్ల శంకర్ (21), గుప్తా సాయి తేజ (23) అక్కడికక్కడే మృతి చెందారు. విష్ణు, అబ్దుల్లాకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. డీసీఎం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గానికి చెందినదిగా గుర్తించారు. వాహన డ్రైవర్ పరారీలో ఉన్నాడు.

# యాదాద్రీశుడికి ఇంటిని కానుకగా ఇచ్చిన భక్తుడు

హైదరాబాద్,సెప్టెంబర్5(సమయజ్యోతి):

ఇటీవల తిరుమల శ్రీవారికి హైదరాబాద్‌కు చెందిన ఓ దంపతులు తమ ఇంటిని విరాళంగా ఇచ్చారు. ఇప్పుడు అదే తరహాలో మరో విశ్రాంత ఉద్యోగి తన ఇంటిని యాదగిరి శ్రీలక్ష్మీనృసింహ స్వామికి కానుకగా అందచేశారు. దీనివిలువ నాలుగు కోట్లు ఉంటుందని అంటున్నారు. ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగి ముత్తినేని వెంకటేశ్వర్లు.. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానానికి విశేషమైన విరాళాన్ని అందించారు. హైదరాబాద్ తిలక్‌నగర్‌లో 152 గజాల్లో ఉన్న, రూ.4 కోట్ల విలువైన తన మూడంతస్తుల ఇంటిని ఆలయానికి దానం చేశారు. ఆలయ ఈవో వెంకట్రావు సమక్షంలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి పేరు మీద చిక్కడపల్లిలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో గురువారం రిజిస్ట్రేషన్ చేయించారు. తర్వాత పత్రాల్ని ఆలయ ఈవో వెంకట్రావుకు అందించారు. ఈ సందర్భంగా ఈవో.. దాత వెంకటేశ్వర్లును స్వామివారి కండువాతో సన్మానించి, ప్రసాదం అందించారు. దాతను దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యకార్యదర్శి శైలజా రామయ్యర్ అభినందించారు.

# కల్వకుట్లది కుటుంబ ఆస్తుల తగాదా
## -తెలంగాణ వనరులను దోచుకున్నారు
## -పంపకాల తగాదతోనే తాజా పరిస్థితులు
## -మాజీమంత్రి కడియం శ్రీహరి ఆరోపణ

జనగామ,సెప్టెంబర్5(సమయజ్యోతి):

కల్వకుంట్ల కుటుంబంలో జరుగుతున్న గొడవలు ఆస్తికి సంబంధించినవే నని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాట్ కామెంట్స్ చేశారు. శుక్రవారం జనగామ జిల్లాలోని లింగాల గణపురం మండలం నవాబుపేట రిజర్వాయర్ నుంచి సాగునీటిని విడుదల చేశారు. అనంతరం కడియం శ్రీహరి మీడియాతో మాట్లాడారు. పదేళ్ల అధికారంలో కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ వనరులను దోచుకుందని విమర్శించారు. ధరణిని అడ్డుపెట్టుకొని వేల ఎకరాల భూములు కబ్జా చేశారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుపెట్టుకొని కేసీఆర్ కుటుంబం వేల కోట్ల రూపాయలు సంపాదించిందని ఆక్షేపించారు. వేల ఎకరాల భూములు, వేలకోట్ల రూపాయలు పంచుకునే క్రమంలో కేసీఆర్ కుటుంబంలో గొడవలు జరుగుతున్నాయని కడియం శ్రీహరి చెప్పుకొచ్చారు. కేసీఆర్ కుటుంబ గొడవలతో తెలంగాణ ప్రజలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా సంబంధం లేదని క్లారిటీ- ఇచ్చారు. తాను బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయడానికి ప్రధాన కారణం కేసీఆర్ బిడ్డ లిక్కర్ కేసులో ఇన్వాల్వ్ అయినందుకేనని షాకింగ్ కామెంట్స్ చేశారు. కవిత లిక్కర్ కేసులో విచారణను ఎదుర్కోవడం అనేక రోజులు జైల్లో ఉండటం సరైన పద్ధతి కాదని తాను బయటకు వచ్చానని చెప్పుకొచ్చారు. అవినీతి డబ్బులను పంచుకోవడంలో వారి మధ్య జరిగిన గొడవే తప్పా.. మరి ఇంకా ఏం లేదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు.

# సిఎం రేవంత్‌తో జర్మన్ ఫార్మా ప్రతినిధుల భేటీ
## తెలంగాణలో మెడికల్ ఈక్విప్‌మెంట్ యూనిట్ ఏర్పాటుకు ఆసక్తి

హైదరాబాద్,సెప్టెంబర్5(సమయజ్యోతి):

జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జర్మనీకి చెందిన బెబిగ్ మెడికల్ సీఈవో జార్జ్ చాన్ ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. తెలంగాణలో మెడికల్ ఎక్విప్ మెంట్ ఉత్పత్తి యూనిట్ ను ప్రారంభించడానికి ఆసక్తి చూపుతున్నట్లు జర్మన్ కంపెనీ తెలిపింది. తెలంగాణలో మెడికల్ ఎక్విప్ మెంట్ ఉత్పత్తి యూనిట్‌ను ఏర్పాటు- చేసేందుకు అవసరమైన సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ తెలిపారు..అనువైన స్థలం, ఇతర అంశాలకు సంబంధించి అధ్యయనం చేసి రిపోర్టు అందించాలని అధికారులకు సిఎం ఈ సందర్భంగా సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెడికల్ ఎక్విప్ మెంట్ తో పాటు-, క్యాన్సర్ చికిత్సకు ఉపయోగపడే రేడియేషన్ సెంటర్స్‌ను ఏర్పాటు- చేయాలని కంపెనీ ప్రతినిధులను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.



# విత్తన సేకరణలో జూలూరుపాడు పాఠశాలకు ప్రథమ స్థానం

## కలెక్టర్ చేతులమీదుగా

## నగదు పురస్కారం, జ్ఞాపిక

జూలూరుపాడు సెప్టెంబర్ 5 సమయజ్యోతి

జిల్లాలో విద్యార్థుల్లో పర్యావరణ అవగాహన పెంపొందించేందుకు కలెక్టర్ ఆదేశాల మేరకు ఆగస్టు నెలలో విత్తన సేకరణ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జూలూరుపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులు కాంప్లెక్స్ స్థాయిలో ప్రథమ స్థానం సాధించగా, అనంతరం మండల స్థాయిలో కూడా అదే విజయాన్ని కైవసం చేసుకున్నారు.ప్రధానోపాధ్యాయుల ప్రోత్సాహంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి 156 రకాల విత్తనాలను సేకరించడం విశేషం.ఈ క్రమంలో సెప్టెంబర్ 5న కలెక్టర్ ఆధ్వర్యంలో అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ జూలూరుపాడు పాఠశాల ఉపాధ్యాయులకు రూ.5,000 నగదు పురస్కారం, జ్ఞాపిక, ప్రశంసపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే, జిల్లా విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు




# పల్లె లో గుప్పుమంటున్న గుడుంబా..! సారా అమ్మకాలు..

జూలూరుపాడు సెప్టెంబర్ 5 సమయజ్యోతి

గుడుంబా రహిత తెలంగాణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నిచర్యలు చేపట్టినా వాటిని అరికట్టడంలో ఎక్కడో ఓ దగ్గర విఫలమవుతూనే ఉన్నాయి. నాటు సారా తాగి ఎన్నో కుటుంబాలు రోడ్డుపాలు కావడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దాని నిషేధం పై గట్టి చర్యలు చేపట్టింది. కానీ దాన్ని వ్యాపారంగా చేసుకుని బతుకుతున్నా కొందరు రహస్యంగా సారా తయారు చేస్తూ గ్రామాలకు తరలిస్తున్నట్లు సమాచారం.

**యథేచ్ఛగా సారా అమ్మకాలు..**

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో, తండాలలో యథేచ్ఛగా నాటుసారా అమ్మకాలు నిర్వహిస్తున్న ఎక్సైజ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని, ఈ తతంగమంతా తెలిసిన ఎక్సైజ్ అధికారులు మామూళ్లకు అలవాటు పడి చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మద్యానికి అలవాటు పడ్డ గ్రామాలలోని రోజు వారి కూలీలు తక్కువ ధరకు సారా లభిస్తుండడంతో వాటిని సేవించి అనారోగ్యం పాలవుతున్నట్లు సమాచారం.

**సారా తయారీ ఎక్కడ ?**

మండలంలోని వివిధ గ్రామాల్లో, తండాలలో విచ్చలవిడిగా సారా లభించడంతో అసలు ఇది ఎక్కడ తయారు చేస్తున్నారనే అనుమానం ప్రజలలో మొదలైంది. మండల పరిధిలో పదుల సంఖ్యలో గిరిజన తండాలు ఉండడంతో సారా తయారీ అక్కడే జరుగుతుందా లేక రూటు మార్చి గుడుంబా వ్యాపారులు మరెక్కడైనా తయారు చేసి గ్రామాల్లో అడ్డాలను ఏర్పాటు చేసుకొని సప్లయ్ చేస్తున్నారా అనే అనుమానం ప్రజల్లో బలంగా వినిపిస్తోంది. సారా తయారీ అంటే ఎక్సైజ్ అధికారులు గిరిజన తండాల పై మాత్రమే దాడులు నిర్వహిస్తారనే ఆరోపణలు ఉన్నాయి. మద్యానికి బానిసైన వారు బెల్టుషాపులలో కొనుగోలు చేయడం కోకొల్లలు చూశాం. అయితే ఇదే సమయంలో మద్యానికి అలవాటు పడ్డ కూలీలు అంత ఖర్చు పెట్టి మద్యం తాగలేక ప్రత్యామ్నాయం వైపు ఆలోచన చేసినట్లు సమాచారం. దీన్ని ఆసరాగా చేసుకున్న పలువురు గుడుంబా వ్యాపారులు తిరిగి నాటుసారాను తయారు చేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో నాటుసారాకి అలవాటు పడ్డ కూలీల బలహీనతను ఇంకా కూడా గుడుంబా వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తుంది.

**నాటు సారాను నియంత్రించడంలో ఎక్సైజ్..**

అధికారులు పూర్తిగా విఫలమయ్యారని



స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానిక మహిళలు సారా తమ కుటుంబంలోకి ప్రవేశించి ఎప్పుడు చిచ్చుపెడుతుందోని భయాందోళనకు గురవుతున్నారు. ఇకనైనా ఎక్సైజ్ అధికారులు గట్టి నిఘా పెంచి అక్రమ సారా వ్యాపారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు మహిళలు కోరుకుంటున్నారు.

# పేదల ఇళ్ల కల నిజం కానుంది - లేళ్ల వెంకటరెడ్డి

వైరా, సెప్టెంబర్ 5 సమయజ్యోతి

జూలూరుపాడు మండల మాచినేని పేట తండలో ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన ఘనంగా జరిగింది. వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ నాయకుడు లేళ్ల వెంకట రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ – "పేదవాడి కలను నిజం చేయడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యం. రామదాసు నాయక్ సారథ్యంలో ఎవరూ ఇల్లు లేనివారు మిగలకుండా చేస్తాం" అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ లకావత్ లచ్చు నాయక్, లకావత్ రమేష్, గొల్లి వెంకటేశ్వర్లు, మెంతుల కృష్ణ, భూక్య అనిల్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ అధ్యక్షులు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత : సీఐ శ్రీలక్ష్మి

జూలూరుపాడు, సెప్టెంబర్ 5 (సమయజ్యోతి):

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని జూలూరుపాడు సీఐ శ్రీలక్ష్మి అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తిభావనను పెంపొందించుకోవాలని ఆమె సూచించారు.
వినాయక వేడుకల సందర్భంగా టీచర్స్ కాలనీ యువత ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని సీఐ శ్రీలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ముందుగా గణనాథుడికి పూలమాలలు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "వినాయక ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి. నిమజ్జన సమయంలో జాగ్రత్తలు తప్పనిసరి. ముఖ్యంగా టీచర్స్ కాలనీ వాసులు ముందుకు వచ్చి దేవుని సన్నిధిలో అన్నదానం చేయడం అభినందనీయం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రవి, కమిటీ సభ్యులు హలావత్ వంశీకృష్ణ, ఉదయ్ కిరణ్, సాయి కిరణ్, రాజేష్, అశోక్, ప్రవీణ్, శ్రీ చరణ్, వేరందర్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, స్థానికులు కూడా పెద్ద ఎత్తున హాజరై అన్నదానంలో భాగమయ్యారు.





# బిఆర్ఎస్ పార్టీకి కెసిఆరే సుప్రీం

-ఏడాదన్నరగా తిరోగమన దిశలో పాలన
-కాళేశ్వరంపై విమర్శలతో గోదావరి జలాలు వృధా
-దెబ్బతిన్నరాష్ట్రప్రయోజనాలు, రైతు ప్రయోజనాలు
-పనిపై దృష్టి పెట్టకుండా గూగుల్‌పై దృష్టి సారిస్తే ఎలా
-లండన్ బిఆర్ఎస్ సమావేశంలో ఎమ్మెల్యే హరీష్ రావు

హైదరాబాద్,సెప్టెంబర్5(సమయజ్యోతి):

బిఆర్ఎస్ పార్టీకి కెసిఆరే సుప్రీం అని బిఆర్ఎస్ నేత హరీష్ రావు ప్రశంసించారు. లండన్ లో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మేడిగడ్డ 3 పిల్లర్లు కుంగితే రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. ఏడాదిన్నర నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. ఆ సమయంలో బాహుబలి మోటార్లతో నీటిని ఎత్తిపోసుకోవచ్చు అని తెలియజేశారు. హైడ్రాతో హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందని ఎన్నారైలు పెట్టుబడులు పెట్టడం లేదని హరీష్ రావు విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల ప్రయోజనాలు దెబ్బ తినే విధంగా రాజకీయాలు చేయకూడదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేయడంపై దృష్టి సాధించకుండా గూగుల్ ప్రచారంపై దృష్టిపెట్టడం దురదృష్టకరమని చెప్పారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అనేక అద్భుతాలు సాధించిందని తెలిపారు. పాలకులే నెగెటివ్ మైండ్ సెట్‌తో ఉంటే అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. లండన్ పర్యటనలో భాగంగా మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అనేక అద్భుతాలు సాధించింది. ఒకప్పుడు బెంగాల్ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది అనే నానుడి ఉండేది. కానీ కేసీఆర్ పాలనతో 'తెలంగాణ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది' అనే కాడికి తెచ్చాం. గత 10 ఏండ్లలో తలసరి ఆదాయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో అగ్రగామిగా ఉంది. తలసరి విద్యుత్ వినియోగంలో కూడా దేశంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. జీఎస్‌డీపీ గ్రోత్‌లో తెలంగాణకు దరిదాపులో కూడా ఏ రాష్ట్రం లేదు.

# నిరసన తెలపడం ప్రజాస్వామ్య హక్కు

## రైతులు నిరసన తెలిపితే వేధింపులా

## మండిపడ్డ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్,సెప్టెంబర్5(సమయజ్యోతి):

ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం రాజ్యాంగం కల్పించిన హక్కు అనే విషయం.. అదే రాజ్యాంగంపై ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన రేవంత్ రెడ్డికి తెలియదా...? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. అబద్ధపు హామీలు, గారడీ గ్యారెంటీలను నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన పాపానికి తమ చెప్పుతో తామే కొట్టుకునే దుస్థితి వచ్చిందని ఎల్లారెడ్డిపేట మండలకేంద్రానికి చెందిన రైతు లక్ష్మణ్ యాదవ్ తన గోసను వెల్లగక్కితే అక్రమ కేసుల పేరిట వేధిస్తారా..? అని ప్రశ్నించారు. యూరియా దొరకక కళ్లముందే పంట ఎండిపోవడంతో ఆక్రోశంలో మాట్లాడిన రైతుపై కక్షగట్టి అర్ధరాత్రి నుంచి పోలీసులను అతని ఇంటిపైకి పంపించి రైతు లక్ష్మణ్‌ను అతని కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేస్తారా..? దేశానికే అన్నం పెట్టే రైతుపై ఈ రకంగా అక్రమంగా కేసు బనాయించడం దుర్మార్గమైన చర్యే కాదు.. సీఎం దిగజారుడుతనానికి కూడా నిదర్శనం. ఇందిరమ్మ రాజ్యంలో బస్తా యూరియాకు దిక్కులేక అల్లాడుతున్న అన్నదాతలకు కనీసం నిరసన తెలిపే హక్కు కూడా లేదా... రాజ్యాంగాన్ని పట్టు-కుని ఫోజులు కొట్టే రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలె అని కేటీ-ఆర్ డిమాండ్ చేశారు. పదేళ్లపాటు- ఎన్నడూ లేని యూరియా సంక్షోభాన్ని తన చేతకానితనంతో సృష్టించిన రేవంత్‌పై కోపాగ్నితో రగిలిపోతున్న లక్షలాది రైతులపై కేసులు పెట్టే దమ్ము ఈ సర్కారుకు ఉందా..? పల్లెపల్లెనా ఈ సర్కారుపై దుమ్మెత్తిపోస్తున్న రైతులందరిని అరెస్టు చేయడానికి ఈ పోలీసులు సరిపోరు. ఈ రాష్ట్రంలో ఉన్న జైళ్లు కూడా సరిపోవు. కడుపుకాలిన తెలంగాణ రైతులతో పెట్టు-కుంటే ఏం జరుగుతుందో రేవంత్ రెడ్డి, తన పాత గురువును అడిగి తెలుసుకుంటే మంచిది. ఇకనైనా ఈ అక్రమ కేసులు బనాయించి అమాయక రైతు లక్ష్మణ్‌ను వేధించడం మానుకోకపోతే, అతనికి రక్షణ కవచంగా బీఆర్ఎస్ ఉంటది. రాష్ట్రంలోని అన్నదాతలను బీఆర్ఎస్ పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటది అని కేటీ-ఆర్ తేల్చిచెప్పారు. జై కిసాన్.. జై తెలంగాణ.. అని కేటీఆర్ నినదించారు.



# గణేశ్ ఊరేగింపులో అపశృతి

## టపాసులు పేలి భార్యాభర్తలకు గాయాలు

**నెల్లూరు,సెప్టెంబర్5(సమయజ్యోతి):**

గణేషుడి ఊరేగింపులో శుక్రవారం అపశృతి జరిగింది. టపాసుల నిప్పులు అంటుకొని బ్యాటరీ వెహికల్ పేలడంతో దంపతులకు తీవ్రగాయాలు కాగా, యువకుడికి గాయాలయ్యాయి. కోవూరు సత్రం వీధి కి చెందిన గణేష్ విగ్రహం నిమజ్జనం నిమిత్తం ఊరేగింపు సందర్భంగా టపాసులు కాలుస్తూ ఉండగా ప్రమాదవశాత్తు టపాసుల నిప్పులు అన్నిటికీ అంటుకున్నాయి. అక్కడే ఉన్న బ్యాటరీ వెహికల్ కు కూడా నిప్పు అంటుకొని ఒకేసారి పేలింది. ఆ పేలుడు దెబ్బకు పక్కనే ఉన్న సాయిబాబా మెడికల్ షాప్ యజమాని బ్రహ్మయ్య, భార్య లక్ష్మి (45) లకు తీవ్రమైన గాయాలయ్యాయి. వెంటనే వారిద్దరినీ నెల్లూరు అపోలో హాస్పిటలుకు తరలించారు. అక్కడే ఉన్న రాందేవ్ బాబా (20) అనే యువకుడికి కూడా స్వల్పంగా గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. విచారణ అనంతరం ఉత్సవ కమిటీ- సభ్యులు ఐదుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు.



# ప్రభుత్వాన్ని విమర్శించే అధికారం ఎక్కడిది

## సజ్జలకు ఎమ్మెల్యేల బుచ్చయ్య చౌదరి హెచ్చరిక

**అమరావతి,సెప్టెంబర్5(సమయజ్యోతి):**

పభుత్వాన్ని విమర్శించేందుకు సజ్జల రామకృష్ణారెడ్డికి ఏం అధికారం ఉందని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. ధైర్యం ఉంటే వైకాపా ఎమ్మెల్యేలతో మాట్లాడించాలన్నారు. మాజీ సీఎం జగన్‌తోపాటు- జైలుకు వెళ్లేందుకు సజ్జల కూడా సిద్ధంగా ఉండాలన్నారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా హయాంలో చాలా దోచుకున్నారని, రైతులకు ధాన్యం బకాయిలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. వైకాపా నేతల విమర్శలకు తాము బెదిరిపోబోమని, వారు చేసిన దోపిడీలన్నీ బయటపెడతామని హెచ్చరించారు.

# ఉపాధ్యాయులకు సిఎం చంద్రబాబు అభినందనలు

**అమరావతి,సెప్టెంబర్5(సమయజ్యోతి):**

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులందరినీ ప్రత్యేకంగా అభినందిస్తూ తన సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు సీఎం చంద్రబాబు. భావితరాల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న టీచర్లు అందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు. తత్వవేత్త, రాజనీతిజ్ఞుడు, ఉపాధ్యాయుడు, భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పిస్తూ జరుపుకునే పండుగ రోజు ఇది. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆచరించి చూపిన ఆదర్శాల నుంచి స్ఫూర్తిని పొందుతూ ఎందరో మహానుభావులు ఉపాధ్యాయ వృత్తికి పునరంకితమవుతున్నారు. పిల్లల్లో విజ్ఞాన జ్యోతులు వెలిగిస్తున్న వారందరికీ అభినందనలు తెలుపుతున్నా. అదే అంకితభావంతో పని చేస్తూ ముందుతరాలకు మీరంతా మార్గదర్శులు కావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నా' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# రాష్ట్రంలో అవసరాలకు తగ్గట్లుగా యూరియా

## సమన్వయం చేసుకుంటూ పంపిణీ చేయాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లకు మంత్రి సూచన

**అమరావతి,సెప్టెంబర్5(సమయజ్యోతి):**

రాష్ట్రంలో యూరియా నిల్వలు తగిన్ని ఉన్నాయని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. పంపిణీ, సరఫరాపై కృష్ణా, ఎన్టీఆర్, శ్రీకాకుళం, బాపట్ల, విజయనగరం, కడప, ఏలూరు, సత్యసాయి జిల్లాల కలెక్టర్లతో మంత్రి అచ్చెన్నాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. యూరియా పంపిణీలో సమస్యలపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి సమస్యలు అధిగమించాలన్నారు. భవిష్యత్ అవసరాల కోసం రబీ సీజన్‌కు 9.5లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు ఇప్పటికే రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు.అధికారిక లెక్కలకు, గ్రౌండ్ లెవెల్‌లో ఉన్న యూరియా నిల్వలకు తేడా లేకుండా పర్యవేక్షించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఆయా జిల్లాల్లో ఉన్న యూరియా నిల్వల గురించిన వివరాలను అత్యవసరంగా అందజేయాలని కలెక్టర్లను కోరారు. కృష్ణా, బాపట్ల, కడప జిల్లాల్లో ఇబ్బందులు ఎక్కువగా వస్తున్నాయని వీటిపై త్వరితగతిన స్పందించి కలెక్టర్లు సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. గంగవరం, కాకినాడ పోర్టుల నుంచి రాష్ట్రానికి రావాల్సిన 53 వేల మెట్రిక్ టన్నుల యూరియా సకాలంలో రాష్ట్రానికి చేరుకునే విధంగా పోర్ట్ అధికారులు, రైల్వే అధికారులతో రాష్ట్ర అధికారులు సమన్వయం చేసుకొని అనుకున్న సమయానికి యూరియా అందే విధంగా సమన్వయం చేసుకోవాలని సూచించారు.

# జగన్ నిర్లక్ష్యంతో అమరావతికి దెబ్బ

## -కూటమి రాకతో జోరుగా రాజధాని పనులు-అమరావతిలో అంతర్జాతీయవిమానాశ్రయం అభివృద్ధి

## -అరాచకం కావాలా..అభివృద్ధా అన్నది ఆలోచించాలి-చాయ్‌పే చర్చ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షుడు మాధవ్

**విజయవాడ,సెప్టెంబర్5(సమయజ్యోతి):**

జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో అమరావతి రాజధాని ప్రాంతం బాగా దెబ్బతిన్నదని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ విమర్శించారు. కూటమి ప్రభుత్వం రాకతో అమరావతి రాజధాని ప్రాంతం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతోందని ఉద్ఘాటించారు. అమరా వతిలో అంతర్జాతీయ విమా నాశ్రయం అభివృద్ధి చెందుతుందని నొక్కిచెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతిలో వేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయని వివరించారు. త్వరలోనే ఏపీ అన్ని విధాలా అభివృద్ధి చెందడం అందరూ చూస్తారని చెప్పుకొచ్చారు. ప్రజలు కూడా ఆలోచనలు చేయాలని సూచించారు. అరాచక పాలన కావాలా.. అభివృద్ధి పాలన కావాలా అనే చర్చ పెట్టాలని కోరారు. ఎవరి హయాంలో ఈ దేశానికి, రాష్ట్రానికి మంచి జరిగిందో మీరే ఆలోచించాలని సూచించారు. ఆత్మ నిర్భర్ భారత్ కోసం అందరం కలిసి అడుగులు వేద్దామని పేర్కొన్నారు పీవీఎన్ మాధవ్. శుక్రవారం కృష్ణలంక సత్యంగారి హోటల్ సెంటర్‌లో చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాధవ్ పాల్గొన్నారు. స్థానికంగా ఉన్న పలు సమస్యలను మాధవ్ దృష్టికి ప్రజలు తీసుకువచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పని తీరుపై తమ అభిప్రాయాలను ప్రజలు తెలిపారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడారు. అనేక ఆలోచనలు, చర్చల ద్వారా ఎలాంటి సమస్యకు అయినా పరిష్కారం దొరుకుతుందని చెప్పుకొచ్చారు. ప్రజల నాడీ, వారి సమస్యలను తెలుసుకునేందుకు తాము చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహిస్తు న్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటు-న్నామని పేర్కొన్నారు పీవీఎన్ మాధవ్. ఆయా ప్రాంతాల్లో ఉన్న సమస్యలు, అక్కడి విశిష్టతను గుర్తించి వాటిని కాపాడేందుకు చర్యలు తీసుకుంటాం. టీ- తాగుతూ... ప్రజల ఆలోచనలు, కూటమి ప్రభుత్వం ఏం చేస్తే బాగుం టుందనే అభిప్రాయాలను తెలుసుకుంటు-న్నాం. భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలు చేస్తే ప్రజలకు మంచి జరుగుతుందో కూడా చెబితే సూచనలు స్వీకరిస్తాం. ప్రజలను నేరుగా కలిసి వారి అభిప్రాయాలను, వారి ఆలోచనలు, సూచనలు తెలుసుకోవడం ద్వారా ఆ ప్రాంతానికి, రాష్ట్రానికి ఇంకా మంచి చేసే అవకాశం ఉంటుంది. జీఎస్టీ పన్నులు తగ్గించి పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉపశమనం కలిగించారు. నిత్యావసర వస్తువుల ధరలు బాగా తగ్గడం ద్వారా ప్రజలకు కొనుగోలు శక్తి పెరుగుతుంది. సిగరేట్, గుట్కా వంటి మత్తుపదార్థాలకు, లగ్జరీ కార్లకు మాత్రం నలభై శాతం పన్ను పెంచారు. ప్రధాని మోదీ ప్రజల మనిషి... ప్రజల మేలు కోసం ఎప్పుడూ ఆలోచనలు చేస్తారు. గత ఏడాది ఏపీకి పది లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. జాతీయ రహదారుల కనెక్టివిటీ, రైలు మార్గాల పెంపుతో ప్రజలకు ఉపయోగకరంగా ఉంటు-ంది. విజయవాడ, గుంటూరు, తెనాలి, అమరావతిలను కలుపుతూ ఓఆర్ఆర్ నిర్మాణం జరుగుతోంది. అన్ని రకాల పరిశ్రమలు ఏపీలో ఏర్పాటు-అవుతున్నాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగడం ద్వారా ప్రజల ఆదాయ వనరులు పెరుగుతున్నాయి. 75 వసంతాల స్వాతంత్ర్య కాలంలో ఎంతో పురోగతి సాధించాం. వచ్చే పాతికేళ్లల్లో ప్రపంచంలో మన భారతదేశం మొదటి స్థానంలో ఉండాలనేది మన లక్ష్యం. మన ప్రాంతాల్లో తయారయ్యే ఉత్పత్తులను కొనుగోలు చేయాలి. మళ్లీ దేశ వ్యాప్తంగా





స్వదేశీ ఉద్యమం ప్రారంభం కావాలని పీవీఎన్ మాధవ్ సూచించారు.

# 18నుంచి ఎపి అసెంబ్లీ సమావేశాలు

# గవర్నర్ నోటిఫికేషన్ విడుదల

**అమరావతి,సెప్టెంబర్5(సమయజ్యోతి):**

ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ఈనెల 18 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈమేరకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ నెల 18న ఉదయం 9 గంటలకు శాసనసభ ప్రారంభం కానుండగా అదే రోజు ఉదయం 10 గంటలకు శాసనమండలి ప్రారంభం కానుంది. సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనేది ఉభయ సభలు వివివిడిగా బీఏసీ సమావేశాలు నిర్వహించి నిర్ణయించనున్నాయి. అసెంబ్లీ సమావేశాలు18వ తేదీ ఉదయం 9 గంటలకు, కౌన్సిల్ సమావేశాలు ఉదయం 10 గంటలకు మొదల వుతాయి. మొదటి రోజు సమావేశం అనంతరం రెండు సభల బిఎసి సమావేశాలు జరుగుతాయి. ఆ రోజు సమావేశాల ఏజెండా, ఎన్ని రోజులు సభలు జరగాలి అనే అంశంపై నిర్ణయం తీసుకుంటారు. ఈ సారి కూడా అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాబోమని ఇప్పటికే వైసీపీ అధినేత జగన్ చెప్పారు. అయితే, వరుసగా 60 అసెంబ్లీ పని దినాలు హాజరుకానిపక్షంలో అనర్హత వేటు పడుతుందని ఇప్పటికే డిప్యూటి స్పీకర్ రఘురామకృష్ణంరాజు వైసీపీ నేతల్ని హెచ్చరించారు. ఇలా ఉండగా, తిరుపతిలో సెప్టెంబరు 14, 15 తేదీల్లో మహిళా ఎమ్మెల్యేలకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు- చేస్తున్నారు. ఈ సమావేశానికి దేశంలోని అన్ని రాష్ట్రాల పరిధిలో ఉన్న వివిధ పార్టీలకు చెందిన సుమారు 300 మంది మహిళా ఎమ్మెల్యేలు సదస్సుకు హాజరు కానున్నట్టు- ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమానికి తొలిరోజు సీఎం చంద్రబాబు, లోక్‌సభ స్పీకర్ హాజరవుతారు. సమావేశాల ముగింపు రోజున గవర్నర్ హాజరుకానున్నారని ఏపీ స్పీకర్ తెలిపారు. సదస్సుకు హాజరయ్యే ఎమ్మెల్యేలకు శ్రీవారి దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు- చేస్తున్నామన్నారు. సెప్టెంబరు 18 నుంచి శాసనసభ సమావేశాలు జరగుతాయని, ఈమేరకు ఎమ్మెల్యేలకు సమాచారం పంపించినట్టు- కూడా అయ్యన్న పేర్కొన్నారు.

# ఇంటర్ నుంచే పోటీ పరీక్షలకు సిద్ధం చేయాలి

## -హాస్టళ్లతో సమన్వయం చేసుకుంటూ సాగాలి-జాతీయ విద్యా సంస్థల్లో సీట్లు సంపాదించేలా తర్ఫీదు

## -ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు






**విజయవాడ,సెప్టెంబర్5(సమయజ్యోతి):**

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శాల నుంచి ఎందరో స్ఫూర్తి పొందుతున్నారని సీఎం చంద్రబాబు అన్నారు. సర్వేపల్లి జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. విజయవాడలోని ఏ1 కన్వెన్షన్ హాల్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథులుగా సీఎం చంద్రబాబు హాజరయ్యారు. టీచర్లందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇంటర్ చదువుతున్నప్పుడే పోటీ పరీక్షలకు ప్రిపేర్ చేసేలా విద్యార్థులను సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు సూచించారు. హాస్టళ్లతో విద్యాశాఖ సమన్వయం చేసుకుంటూ విద్యార్థులను పోటీ పరీక్షలకు ప్రిపేర్ చేయాలని ఆదేశించారు. ఇటీవల ఐఐటీలకు వెళ్లిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు తనను కలిశారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదువుకునే విద్యార్థులను ప్రతిష్టాత్మక జాతీయ విద్యా సంస్థల్లో అడ్మిషన్లు సాధించేలా తీర్చిదిద్దాలని తెలిపారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో ఆంధ్ర యూనివర్సిటీకి నాలుగో ర్యాంక్ రావడం శుభపరిణామమని హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటివి మరిన్ని రావాలని ఆకాంక్షిస్తున్నట్లు- స్పష్టం చేశారు. పిల్లల్లో విజ్ఞాన జ్యోతులు వెలిగిస్తున్న వారందరికీ అభినందనలు తెలిపారు. అంకితభావంతో పనిచేస్తూ ముందుతరాలకు మార్గదర్శులు కావాలని టీ-చర్లకు సూచించారు. గురువులు చూపించిన దారిలో నడవడం వల్లే తాను స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ-లో చదువుకోగలిగానని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు.పిల్లల జీవితాలను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే. విద్యాశాఖలో ఏడాదిలో అనేక సంస్కరణలు తీసుకొచ్చాం. లీప్ మోడల్‌ను అందరం కచ్చితంగా అమలు చేయాలి. మెగా పేరెంట్-టీచర్ సమావేశాలు ఏర్పాటు-చేశాం. పిల్లలను యోగా, క్రీడలు, ఎన్‌సీసీ వైపు ప్రోత్సహిస్తున్నాం. ప్రభుత్వ విద్యను రాజకీయాలకు దూరంగా ఉంచాం. పుస్తకాల సంచులపై ప్రముఖుల ఫొటోలు ముద్రించాం. సర్వేపల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ పేర్లు పెట్టాం. చంద్రబాబు అంటేనే డీఎస్సీ.. డీఎస్సీ అంటే చంద్రబాబు. ఆయన ఆధ్వర్యంలో 13 డీఎస్సీ నోటిఫికేషన్లు ఇచ్చి 1,83,000 టీచర్ పోస్టులు భర్తీ చేశారు. మొన్నటి డీఎస్సీపై 70 కేసులు పెట్టారు.. అయినా వెనక్కి తగ్గలేదు. న్యాయపరమైన సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నాం అని లోకేశ్ వివరించారు. ఈ సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, ప్రజా ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.






# ఇంగ్లాండ్‌లో దక్షిణాఫ్రికా తొలి వన్డే సిరీస్ విజయం

## 27 సంవత్సరాల తర్వాత తొలిసారిగా గెలుపు

దక్షిణాఫ్రికా జట్టు ఇంగ్లాండ్ గడ్డపై చరిత్ర సృష్టించింది. 27 సంవత్సరాలలో తొలిసారిగా, దక్షిణాఫ్రికా ఇంగ్లాండ్ గడ్డపై వన్డే సిరీస్‌ను గెలుచుకుంది. టెంబా బావుమా కెప్టెన్సీలో దక్షిణాఫ్రికా జట్టు ఈ గొప్ప ఘనతను సాధించింది. లార్డ్స్‌లోని చారిత్రాత్మక మైదానంలో జరిగిన రెండవ వన్డే మ్యాచ్‌లో, దక్షిణాఫ్రికా ఇంగ్లాండ్‌ను 5 పరుగుల తేడాతో ఓడించి ఉత్కంఠభరితమైన విజయాన్ని నమోదు చేసింది. దీంతో, దక్షిణాఫ్రికా మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో 2-0 ఆధిక్యంలో ఉంది. లీడ్స్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన మొదటి వన్డే మ్యాచ్‌ను దక్షిణాఫ్రికా 7 వికెట్ల తేడాతో గెలుచుకుంది. 1998 తర్వాత ఇంగ్లాండ్‌లో దక్షిణాఫ్రికా సాధించిన తొలి వన్డే సిరీస్ విజయం ఇది. 27 సంవత్సరాల తర్వాత తొలిసారిగా ఇంగ్లాండ్ గడ్డపై దక్షిణాఫ్రికా ద్వైపాక్షిక వన్డే సిరీస్‌ను గెలుచుకోవడానికి నాయకత్వం వహించిన కెప్టెన్‌గా టెంబా బావుమా ఇప్పుడు నిలిచాడు. దక్షిణాఫ్రికా చివరిసారిగా 1998లో ఆడమ్ హోలియోకే జట్టును 2-1 తేడాతో ఓడించి ఇంగ్లాండ్‌లో వన్డే సిరీస్‌ను గెలుచుకుంది. ఈ ప్రస్తుత విజయానికి ముందు ఆ జట్టు 2008, 2012, 2017, 2022లో ఇంగ్లాండ్ చేతిలో నాలుగు వన్డే సిరీస్‌లను కోల్పోయారు.మే 1998లో ఇంగ్లాండ్ గడ్డపై జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను ఇంగ్లాండ్ 2-1 తేడాతో గెలుచుకుంది. ఆ సిరీస్‌లోని మొదటి రెండు మ్యాచ్‌లను దక్షిణాఫ్రికా గెలుచుకుంది. ఆ తర్వాత చివరి మ్యాచ్‌ను ఏడు వికెట్ల తేడాతో గెలుచుకోవడం ద్వారా ఇంగ్లాండ్ తన గౌరవాన్ని కాపాడుకుంది. ఇంగ్లాండ్ జట్టు మరోసారి దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌ను తన సొంత మైదానంలో కోల్పోయింది. ఇప్పుడు సిరీస్‌లోని మూడవ మ్యాచ్‌ను గెలవడం ద్వారా తన గౌరవాన్ని కాపాడుకునే అవకాశం ఉంది. సిరీస్‌లోని చివరి మ్యాచ్ సెప్టెంబర్ 7న సౌతాంప్టన్‌లో జరుగుతుంది. గురువారం రాత్రి లండన్‌లో ముగిసిన రెండో వన్డే మ్యాచ్ గురించి మాట్లాడుకుంటే, టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు వచ్చిన దక్షిణాఫ్రికా జట్టు 8 వికెట్ల నష్టానికి 330 పరుగులు చేసింది. ఐడెన్ మార్క్రామ్, ర్యాన్ రికెల్టన్ జట్టుకు గొప్ప ఆరంభాన్ని ఇచ్చారు. ఇద్దరు బ్యాట్స్‌మెన్‌ల మధ్య 13.1 ఓవర్లలో 73 పరుగుల భాగస్వామ్యం ఉంది. రికెల్టన్ 33 బంతుల్లో 35 పరుగులు చేసి పెవిలియన్‌కు తిరిగి వచ్చాడు. మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన కెప్టెన్ టెంబా బావుమా కేవలం నాలుగు పరుగులు చేసి ఔటయ్యాడు. ఐడెన్ మార్క్రామ్ 64 బంతుల్లో ఒక సిక్స్, ఆరు ఫోర్ల సహాయంతో 49 పరుగులు చేశాడు. గొప్ప ఆరంభం ఉన్నప్పటికీ, దక్షిణాఫ్రికా జట్టు 19 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 93 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఇక్కడి నుంచి మాథ్యూ బ్రీట్జ్కే ట్రిస్టన్ స్టబ్స్‌తో కలిసి నాల్గవ వికెట్‌కు 147 పరుగుల భాగస్వామ్యం ద్వారా జట్టును బలమైన స్థితిలో ఉంచాడు. బ్రీట్జ్కే 77 బంతుల్లో 85 పరుగులు చేసి ఔట్ అయ్యాడు. అతని ఇన్నింగ్స్‌లో మూడు సిక్సర్లు, ఏడు ఫోర్లు ఉన్నాయి. దీంతో పాటు, స్టబ్స్ 58 పరుగులు సాధించగా, డెవాల్డ్ బ్రెవిస్ 42 పరుగులు జట్టు ఖాతాలోకి చేర్చాడు. ఇంగ్లాండ్ తరపున జోఫ్రా ఆర్చర్ అత్యధికంగా నాలుగు వికెట్లు పడగొట్టగా, ఆదిల్ రషీద్ రెండు విజయాలు సాధించాడు. వీటితో పాటు, జాకబ్ బెథెల్ ఒక వికెట్ తీశాడు. దీనికి ప్రతిస్పందనగా, ఇంగ్లాండ్ జట్టు నిర్ణీత ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 325 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆతిథ్య జట్టు తరపున జోస్ బట్లర్, జో రూట్ 61-61 పరుగులు సాధించగా, జాకబ్ బెథెల్ 58 పరుగులు చేసి ఇంగ్లాండ్‌ను గెలిపించలేకపోయాడు.

# పాకిస్తాన్ ఓపెనర్ ఫఖర్ జమాన్ భీకర ప్రదర్శన

**ఆసియా కప్‌లో సల్మాన్ అఘా నేతృత్వంలోని పాకిస్తాన్ జట్టు సెప్టెంబర్ 12న ఓమన్‌తో తన ప్రచారాన్ని ప్రారంభిస్తుంది. ఆ తర్వాత భారత్‌తో తలపడనుంది. ఈ టోర్నమెంట్ ప్రారంభానికి ముందు, ఒక పాకిస్తాన్ బ్యాటర్ ప్రమాదకరమైన ఫామ్‌ను సాధించాడు. ఈ తుఫాన్ బ్యాటర్ ఇటీవల యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో తన తుఫాను బ్యాటింగ్‌తో సంచలనం సృష్టించాడు. 175 స్ట్రైక్ రేట్‌తో బౌలర్లను ఓడించడమే కాకుండా, ఒకే ఓవర్‌లో 5 ఫోర్లు కొట్టడం ద్వారా ప్రదర్శనను కూడా దోచుకున్నాడు.నిజానికి ఈ బ్యాట్స్‌మన్ పాకిస్తాన్ ఓపెనర్ ఫఖర్ జమాన్. యూఏఈలో ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, యూఏఈ మధ్య జరుగుతున్న టీ20 అంతర్జాతీయ ట్రై సిరీస్‌లో 5వ మ్యాచ్‌లో ఫఖర్ జమాన్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. మూడవ స్థానంలో బ్యాటింగ్ చేసిన ఫఖర్ జమాన్ 44 బంతుల్లో 77 పరుగులు చేశాడు. ఈ పాకిస్తాన్ ఓపెనర్ 175 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. ఇందులో 10 ఫోర్లు, 2 సిక్సర్లు ఉన్నాయి. గొప్ప విషయం ఏమిటంటే ఇన్నింగ్స్ చివరి వరకు, ఏ యూఏఈ బౌలర్ కూడా అతన్ని అవుట్ చేయలేకపోయాడు.ఫఖర్ జమాన్ ఒక బౌలర్‌ను వెంబడించి తన ఓవర్‌లో వరుసగా ఫోర్లు కొట్టాడు. నిజానికి, ఇది మొదటి ఇన్నింగ్స్ చివరి ఓవర్‌లో ముహమ్మద్ జావద్ ఉల్లా బౌలింగ్ చేస్తున్నప్పుడు జరిగింది. ఫఖర్ జమాన్ మొదటి బంతికి రెండు పరుగులు చేశాడు. ఆ తర్వాత, అతను వరుసగా 5 బంతుల్లో 5 ఫోర్లు కొట్టాడు. ఈ విధంగా, అతను ఈ చివరి ఓవర్‌లో 22 పరుగులు చేశాడు. దీని ఆధారంగా, పాకిస్తాన్ 5 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసి మ్యాచ్‌ను 31 పరుగుల తేడాతో గెలుచుకుంది. ఫఖర్ జమాన్ ఈ ఫామ్‌లో ఉండటం ఆసియా కప్ పరంగా పాకిస్తాన్‌కు శుభవార్త.ఆసియా కప్‌నకు పాకిస్తాన్ జట్టు: సల్మాన్ అఘా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, ఫహీమ్ అష్రఫ్, ఫఖర్ జమాన్, హారీస్ రవూఫ్, హసన్ అలీ, హసన్ నవాజ్, హుస్సేన్ తలాత్, ఖుష్దిల్ షా, మహ్మద్ హారీస్ (వికెట్ కీపర్), మహ్మద్ నవాజ్, మహ్మద్ షాహఫ్‌జాబ్, సలీమ్‌జాదా ఫర్హాన్, మహ్మద్ షాహఫ్జా ఫర్హాన్, సలీం సుఫియాన్ ముఖీమ్.**



# రుతురాజ్ గైక్వాడ్ అద్భుతమైన ఇన్నింగ్స్

భారత క్రికెట్ జట్టులో చోటు సంపాదించడానికి చాలా మంది ఆటగాళ్ళు తరచుగా ఇబ్బంది పడుతుంటారు. జట్టులో చోటు సంపాదించాలంటే, ఆటగాళ్ళు దేశీయ, ఐపీఎల్‌లో సత్తా చాటాల్సి ఉంటుంది. తద్వారా వారు భారత జట్టులో చోటు సంపాదించగలరు. ఇంతలో, ఓ ఆటగాడు దులీప్ ట్రోఫీ 2025లో తన అద్భుతమైన ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నాడు. దేశీయ క్రికెట్‌లో నిలకడగా రాణించినప్పటికీ, ఈ ఆటగాడు భారత జట్టులో చోటు సంపాదించలేకపోతున్నాడు. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గ్రౌండ్‌లో జరుగుతున్న 2025 దులీప్ ట్రోఫీ రెండవ సెమీఫైనల్లో వెస్ట్ జోన్ బ్యాట్స్‌మన్, చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఈ ఇన్నింగ్స్‌తో అతను వెస్ట్ జోన్ జట్టును క్లిష్ట పరిస్థితి నుంచి తిరిగి తీసుకువచ్చి బలమైన స్థితికి తీసుకువచ్చాడు. అతని ఇన్నింగ్స్ వెస్ట్ జోన్ జట్టును క్లిష్ట పరిస్థితి నుంచి రక్షించి బలమైన స్థితిలో ఉంచడానికి పనిచేసింది. ఈ సమయంలో రుతురాజ్ గైక్వాడ్ బౌండరీల వర్షం కురిపించాడు. కానీ, చివరికి అతనికి మ్యాచ్ మధ్యలో ఊహించని సంఘటన చోటు చేసుకోవడంతో అతని హృదయాన్ని ముక్కలు చేసేసింది.దులీప్ ట్రోఫీ సెమీ-ఫైనల్ మ్యాచ్‌లో, వెస్ట్ జోన్ టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకుంది. అయితే, జట్టుకు చాలా చెడ్డ ఆరంభం లభించింది. ఓపెనర్లు త్వరగా పెవిలియన్‌కు తిరిగి వచ్చారు. జట్టు స్కోరు రెండు వికెట్లు కోల్పోయి 10 పరుగులు మాత్రమే అయింది. జట్టు ఇబ్బందుల్లో ఉన్నట్లు కనిపించింది. ఇటువంటి పరిస్థితిలో, రుతురాజ్ గైక్వాడ్ క్రీజులోకి అడుగుపెట్టి తన బాధ్యతను చాలా చక్కగా నిర్వర్తించాడు. అతను మొదట వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ ఆర్య దేశాయ్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను నిర్వహించాడు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 82 పరుగుల ముఖ్యమైన భాగస్వామ్యం నెలకొల్పారు. దేశాయ్ 40 పరుగులు అందించగా, గైక్వాడ్ నిరంతరం పరుగులు చేస్తూ ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లాడు. ఆ తర్వాత, గైక్వాడ్‌కు శ్రేయాస్ అయ్యర్ మద్దతు లభించింది. అయితే, అయ్యర్ ఎక్కువ ఇన్నింగ్స్ ఆడలేకపోయాడు. 28 బంతుల్లో 25 పరుగులు చేసిన తర్వాత అవుట్ అయ్యాడు. కానీ ఈలోగా, గైక్వాడ్ పరుగులు సాధించే వేగాన్ని కొనసాగించి తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు.రుతురాజ్ గైక్వాడ్ చాలా సంయమనంతో బ్యాటింగ్ చేసి 131 బంతుల్లో తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు. అతని ఇన్నింగ్స్‌లో నిరంతరం ఫోర్ల వర్షం కనిపించింది. సెంచరీ చేరుకునే సమయంలో అతను 16 ఫోర్లు కొట్టాడు. టీ సమయం వరకు, అతను అజేయంగా 121 పరుగులతో ఆడుతూ జట్టును బలమైన స్థితికి తీసుకెళ్లాడు.సెషన్ మారిన తర్వాత కూడా గైక్వాడ్ తన అద్భుతమైన ఆటను కొనసాగించాడు. స్ట్రైక్‌ను రొటేట్ చేస్తూ పెద్ద షాట్లు కూడా కొట్టాడు. చివరికి, అతను 206 బంతుల్లో 184 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఈ సమయంలో, అతని బ్యాట్ నుంచి 25 ఫోర్లు, ఒక సిక్సర్ వచ్చాయి. అయితే, అతను డబుల్ సెంచరీకి చాలా దగ్గరగా ఆగిపోయాడు. కేవలం 16 పరుగుల దూరంలో ఉన్నాడు. అతన్ని సరాన్ష్ జైన్ అవుట్ చేశాడు. గైక్వాడ్ ఇన్నింగ్స్ కారణంగా, వెస్ట్ జోన్ పేలవమైన ఆరంభం ఉన్నప్పటికీ పెద్ద స్కోరు సాధించడానికి పునాది వేసింది. ప్రారంభ ఎదురుదెబ్బల తర్వాత అతని సహకారం నిర్ణయాత్మకంగా నిరూపితమైంది. అతను అవుట్ అయ్యే సమయానికి, వెస్ట్ జోన్ స్కోరు బలమైన స్థానానికి చేరుకుంది. ప్రత్యర్థి బౌలర్లపై ఒత్తిడి స్పష్టంగా కనిపించింది. రుతురాజ్ గైక్వాడ్ ఈ ప్రదర్శన దేశీయ క్రికెట్‌లో అతని స్థిరత్వాన్ని చూపిస్తుంది. దీనికి ముందు కూడా, అతను పరిమిత ఓవర్ల ఫార్మాట్‌లో తన బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. టెస్ట్ క్రికెట్‌లో అతనికి ఎక్కువ అవకాశం లభించకపోయినా, దులీప్ ట్రోఫీలో ఈ ఇన్నింగ్స్ అతని ఫామ్, ఫిట్‌నెస్‌కు స్పష్టమైన సూచన.




# ఎట్టకేలకు చిన్నస్వామి స్టేడియంలో క్రికెట్ మ్యాచ్‌లు

బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జూన్ 04న జరిగిన తొక్కిసలాట ఘటన యావత్ దేశాన్ని కలచివేసింది. ఈ ఘటనలో 11 మంది మృతి చెందగా, పదుల సంఖ్యలో అభిమానులు గాయపడ్డారు. దీంతో చిన్నస్వామి స్టేడియంలో భద్రతా కారణాల వల్ల గత మూడు నెలల్లో అక్కడ మ్యాచ్?లు జరగలేదు. చిన్నస్వామిలో డొమెస్టిక్ లీగ్ మహారాజ టోర్నీ, ఐసీసీ మహిళల వన్డే వరల్డ్?కప్?లో పలు మ్యాచ్?లు జరగాల్సి ఉంది. కానీ, ఆయా కారణాల వల్ల మహారాజ టోర్నీని మైసూర్?కు మార్చగా, మహిళల వన్డే వరల్డ్?కప్?మ్యాచ్?లను నవీ ముంబయికి షిఫ్ట్ చేశారు. అయితే ఇప్పుడు అదే చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్?లు పునః ప్రారంభం కానున్నాయి. తొక్కిసలాట ఘటన తర్వాత తొలిసారి క్రికెట్ మ్యాచ్?కు ఆతిథ్యం ఇచ్చేందుకు చిన్నస్వామి స్టేడియం సిద్ధం అవుతోంది. దీంతో బెంగళూరు అభిమానులు కాస్త సంతోషపడుతున్నారు. కానీ, ఈ మ్యాచ్?లు చూసేందుకు ప్రేక్షకులకు మాత్రం స్టేడియంలోకి అనుమతి లేదు. కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ (%ఖూజాూ%) కే తిమ్మప్పయ్య మెమోరియల్ టోర్నమెంట్ నిర్వహిస్తుంది. మైసూర్?కు చెందిన టీమ్ఇండియా మాజీ క్రికెటర్ తిమ్మప్పయ్య జ్ఞాపకార్థం కేఎస్?సీఏ ప్రతి ఎటా ఈ టోర్నీని నిర్వహిస్తుంది. ఈ క్రమంలో 2025 సీజన్ శుక్రవారం ప్రారంభమైంది. నాలుగు రోజుల టెస్టు ఫార్మాట్?లో ఈ మ్యాచ్?లు ఉంటాయి. ఇందులో మొత్తం 16 మ్యాచ్?లు జరగనున్నాయి. ఈ 16లో, చిన్నస్వామి స్టేడియం 6 మ్యాచ్?లకు ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ క్రమంలోనే శుక్రవారం గోవా- విదర్భ మ్యాచ్ ప్రారంభమైంది. లీగ్ మ్యాచ్?లతోపాటు ఇందులో సెమీ ఫైనల్, ఫైనల్ మ్యాచ్?లు కూడా జరగనున్నాయి. అయితే భద్రతా కారణాల దృష్ట్యా ఈ మ్యాచ్?లకు ప్రేక్షకులను స్టేడియం లోపలికి అనుమతించడం లేదని కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ పేర్కొంది.కాగా, ఈ టోర్నీలో దేశవ్యాప్తంగా ఉన్న ముంబయి, విదర్భ, మధ్యప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్ రాష్ట్రాల క్రికెట్ అసోసియేషన్ నుంచి క్రికెట్ జట్ల పాల్గొంటాయి. ఇందులో ప్రముఖ క్రికెటర్లు అజింక్య రహానే (ముంబయి), హనుమ విహారి, వెంకటేశ్ అయ్యర్, విజయ్ శంకర్, శశాంక్ సింగ్? లాంటి ఆటగాళ్లతోపాటు మాజీ క్రికెటర్ రాహుల్ ద్రవిడ్ కుమారుడు సమిత్ ద్రవిడ్ పాల్గొంటారు. టీమ్ఇండియాలో చోటు కోసం ప్రయత్నించే కుర్రాళ్లకు, ఫిట్?నెస్ నిరూపించుకునే సీనియర్లకు ఈ టోర్నీ ఓ ప్లాట్?ఫామ్?లాగా ఉపయోగపడుతుంది. అయితే 2025 మహిళల వన్డే వరల్డ్ కప్? మ్యాచ్?లకు చిన్నస్వామి స్టేడియం ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. కానీ, స్టేడియం భద్రతా కారణాల వల్ల మహిళల ప్రపంచ కప్ మ్యాచ్‌లను నిర్వహించే హక్కులు స్టేడియం కోల్పోయింది. ఈ మ్యాచ్?లను రీసెంట్?గా నవీ ముంబయికి తరలిస్తున్నట్లు బీసీసీఐ ప్రకటించింది. కాగా, 17ఏళ్ల నిరీక్షణ తర్వాత 2025 ఐపీఎల్?లో ఆర్సీబీ టైటిల్ నెగ్గింది. దీంతో ఆర్సీబీ మేనేజ్?మెంట్ జూన్ 04న విక్టరీ పరేడ్, చిన్నస్వామిలో ఈవెంట్ నిర్వహించనున్నట్లు తెలిపింది.

# ఫుల్ జోష్‌లో మన శంకర వరప్రసాద్ గారు

## తాజా షూటింగ్ షెడ్యూల్ విడుదల




అనిల్ రావిపూడి దర్శకత్వంలో అగ్రకథానాయకుడు చిరంజీవి నటిస్తోన్న చిత్రం 'మన శంకర వరప్రసాద్‌గారు'. చిరుతో పాటు- ఈ సినిమా టీమ్ మొత్తం ఫుల్ జోష్‌తో ఉంది. తాజా అప్‌డేట్‌ను చిత్రబృందం షేర్ చేసింది. కొత్త షెడ్యూల్‌కు సంబంధించిన వివరాలను పంచుకుంది. ఇప్పటికే ఈ సినిమా కేరళలో కొన్ని షెడ్యూల్స్ పూర్తి చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా మరో షెడ్యూల్‌ను ప్రారంభించారు. నేటి నుంచి సెప్టెంబర్ 19 దాకా చిత్రీకరణ జరగనుంది. ఇందులో రెండు పాటలు చిత్రీకరించనున్నట్లు- టీమ్ తెలిపింది. ఇవి కొత్త రికార్డులను సృష్టించడం ఖాయమని పేర్కొంది. సంక్రాంతికి ఈ సినిమాతో ప్రేక్షకులకు విజువల్ ట్రీట్ ఇవ్వనున్నట్లు- టీమ్ తెలిపింది. వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించనున్న ఈ మూవీని సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. తాజాగా సాహు గారపాటి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ అక్టోబర్ 5 నుంచి నిర్వహించనున్న మరో షెడ్యూల్‌లో వెంకటేశ్ భాగం కానున్నట్లు- తెలిపారు ఇక వచ్చే ఏడాది చిరంజీవి వరుసగా రెండు సినిమాలతో అలరించనున్నారు. ఏడాది ప్రారంభంలో సంక్రాంతికి 'మన శంకర వరప్రసాద్‌గారు'తో సందడి చేసేందుకు సిద్ధమవుతుండగా.. వేసవిలో 'విశ్వంభర'తో పలకరించనున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ ఫిల్మ్‌గా 'విశ్వంభర' ముస్తాబవుతోంది. ఇందులో వీఎఫ్ఎక్స్‌కు అధిక ప్రాధ్యానత ఉండగా.. 'మన శంకర వరప్రసాద్‌గారు'లో 5 శాతం మాత్రమే వీఎఫ్ఎక్స్ ఉపయోగించారు. 'విశ్వంభర'లో చిరు సరసన త్రిష కనిపించనుండగా.. 'మన శంకర వరప్రసాద్‌గారు'లో నయనతార నటిస్తున్నారు. ఈ రెండు సినిమాల ప్రచార చిత్రాలు ఆకట్టుకోవడంతో వీటిపై అంచనాలు నెలకొన్నాయి.

# డిసెంబర్‌లో విడుదలకు సిద్ధంగా అఖండ-2

నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్ ఇండియా మూవీ 'అఖండ 2' విడుదలపై అభిమానుల్లో భారీ ఉత్కంఠ నెలకొంది. బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయిలో విజయం సాధించిన 'అఖండ' కు సీక్వెల్‌గా వస్తున్న ఈ సినిమా, తొలుత సెప్టెంబర్ 25న రిలీజ్ అవుతుందన్న ప్రకటన వచ్చినా, తర్వాత రిలీజ్ వాయిదా పడింది.తాజాగా ఓ పబ్లిక్ ఈవెంట్‌లో పాల్గొన్న బాలకృష్ణ, 'అఖండ 2' రిలీజ్‌పై స్పందించారు. ఈ ఏడాది డిసెంబర్ మొదటి వారంలో సినిమా థియేటర్లలోకి వస్తుందని తెలిపారు. అయితే ఖచ్చితమైన విడుదల తేదీని మాత్రం వెల్లడించలేదు. ఫ్యాన్స్ అంచనాల ప్రకారం, డిసెంబర్ 5 శుక్రవారం కావడంతో అదే రోజు రిలీజ్ అయ్యే అవకాశముంది. కానీ సినిమా మేకర్స్ నుంచి దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది. ఇప్పటికే బాలకృష్ణ తన డబ్బింగ్ పార్ట్ పూర్తి చేశారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఫుల్ స్పీడ్‌లో సాగుతున్నాయి. ముఖ్యంగా వీఎఫ్ఎక్స్ వర్క్ ఎక్కువగా ఉండటంతో, సినిమాకు కావాల్సిన మాస్ విజువల్ ఎఫెక్ట్ డెలివర్ చేయాలంటే మరికొంత సమయం అవసరం కావడంతోనే రిలీజ్ వాయిదా వేశామని చిత్ర బృందం తెలిపింది. ఈ సినిమాలో బాలయ్య సరసన సంయుక్తా మీనన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. విలన్ పాత్రలో ఆది పినిశెట్టి కనిపించ నున్నారు. మాస్, ఆధ్యాత్మికత, సామాజిక అంశాలు, యువతకి సందేశం ఇలా విభిన్న అంశాలను మిళితం చేస్తూ బోయపాటి శ్రీను ఈ సినిమాను భారీ స్థాయిలో రూపొందిస్తున్నట్లు- సమాచారం. తమన్ సంగీతం, పవర్‌ఫుల్ డైలాగ్స్, భారీ యాక్షన్ సన్నివేశాలు అభిమానులకు మాస్ ఫెస్టివల్‌ను తలపించేలా ఉంటాయని టాక్. రిలీజ్‌కు ముందే ఈ సినిమా డిజిటల్ హక్కులు భారీ ధరకు అమ్ముడయ్యాయని సమాచారం. ఫిలింనగర్ వర్గాల సమాచారం ప్రకారం, ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ 'జియో హాట్‌స్టార్', రూ.85 కోట్లు- చెల్లించి డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులు సొంతం చేసుకుంది. సింహ, లెజెండ్, అఖండ వంటి హిట్ చిత్రాల తర్వాత బాలయ్య - బోయపాటి కాంబినేషన్‌పై ప్రేక్షకుల్లో విశ్వాసం మరో లెవెల్‌కి చేరింది. ఇప్పుడు అదే జోడీ నుంచి వస్తున్న 'అఖండ 2' మరింత భారీ అంచనాలను క్రియేట్ చేస్తోంది.







# పుష్ప తరహాలో గంజాయి స్మగ్లింగ్

## అనుష్క నటించి మెప్పించిన ఘాటి

సున్నితమైన కథలతో సినీప్రియుల్ని అలరించే దర్శకుడు క్రిష్ జాగర్లమూడి. అనుష్కను యాక్షన్ కోణంలో చూపిస్తూ 'ఘాటి' సినిమాని తీసుకొచ్చారు. ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లోని తూర్పు కనుమల్లో జరిగే కథ ఇది. అక్కడి ఎత్తయిన పర్వతాల మధ్య ఓ కొండ నీడ మరో కొండపై పడే చోట నాలుగు రకాల గంజాయిలు పెరుగుతాయి. వాటిలో అత్యంత నాణ్యమైనది, ఖరీదైనది శీలావతి రకం. ఆ కనుమల్లో పండే ఈ గంజాయి పంటపై పూర్తి ఆధిపత్యం కాష్టాల నాయుడు (రవీంద్ర విజయ్), కుందుల నాయుడు (చైతన్య రావు) సోదరులదే. కనుమల్లో పండే గంజాయి పంటను ఘాటీ తెగ కూలీలు పోలీసుల కంట పడకుండా అక్రమంగా నాయుడు సోదరుల అడ్డాకు చేరవేస్తే.. దాన్ని వాళ్లు తమ బాస్ మహావీర్ (జిషు సేన్ గుప్తా)కు పంపుతారు. అతని కార్టెల్ దాన్ని దేశ విదేశాలకు అక్రమ మార్గాల్లో ఎగుమతి చేసి సొమ్ము చేసుకోవడం పరిపాటి. అయితే ప్రాణాలకు తెగించి గంజాయిని అక్రమ రవాణా చేసే ఘాటీలకు కష్టానికి తగ్గ ఫలితం, గౌరవం దక్కకపోవడంతో ఆ తెగకు చెందిన దేశీరాజు (విక్రమ్ ప్రభు) ఓ ఆలోచన చేస్తాడు. తన మరదలు శీలావతి (అను)తో పాటు- తోటి ఘాటీలతో కలిసి ఓ కొత్త దందాకు తెర లేపుతాడు. గంజాయిని ద్రవరూపంలోకి మార్చి దేశ విదేశాలకు ఎగుమతి చేయడం మొదలు పెడతారు. అయితే ఈ విషయం నాయుడు సోదరులకు తెలియడంతో ఘాటీలను అంతమొందించేందుకు సిద్ధమవుతారు. ఈ క్రమంలో శీలావతికి జరిగిన అన్యాయమేంటి? నాయుడు సోదరులతో ఆమె ఎలాంటి యుద్ధం చేసిందన్నదే సినిమా కథ. ఇది గంజాయి అక్రమ రవాణా నేపథ్యంలో సాగే కథగా కనిపించినప్పటికీ.. ప్రధానంగా ఇదొక ప్రతీకార కథ. . నిజానికి ఈ కథ.. దీంట్లోని స్మగ్లింగ్ నేపథ్యాన్ని చూస్తే 'పుష్ప' ఛాయల్లో నుంచి వచ్చిన సినిమాలాగే అనిపిస్తుంది. అయితే అందులో హీరో ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తూ తన సామ్రాజ్యాన్ని అంతకంతకూ విస్తరించుకుంటూ వెళ్లే ప్రయత్నం చేయగా.. ఇందులో కథానాయిక గంజాయి స్మగ్లింగ్ వల్ల జరుగుతున్న అనర్థాల్ని, దారుణాల్ని చూసి ఆ స్మగ్లింగ్‌నే ఆపి తమ తెగతో పాటు ఎంతో మంది ప్రజల్ని కాపాడేందుకు నడుం బిగిస్తుంది.తూర్పు కనుమలు.. అక్కడి కొండల మధ్య సాగే గంజాయి అక్రమ సాగు.. దాన్ని దందాగా చేసుకుని బతికే నాయుడు సోదరులు.. అతనిపైనున్న కార్పొరేట్ ముఠాను చూపిస్తూ కథను ప్రారంభించిన తీరు ఆసక్తిరేకెత్తిస్తుంది. ఆ తర్వాత ఘాటి తెగను తెరపైకి తెచ్చి వాళ్ల నేపథ్యాన్ని.. గంజాయి స్మగ్లింగ్‌లో వాళ్ల శక్తి సామర్థ్యాల్ని పరిచయం చేశారు. ప్రథమార్ధమంతా ఓ సామాన్య మహిళగా కనిపించిన కథానాయిక పాత్ర.. ద్వితీయార్ధంలో ఆరంభం నుంచే అమ్మోరులా విజృంభించడం ప్రేక్షకుల్లో ఓ జోష్‌ను నింపుతుంది. ఈ క్రమంలో గుహలో నాయుడు ముఠాతో జరిగే యాక్షన్ సీక్వెన్స్, బస్సులో పోలీసు తల తెగ నరికే ఎపిసోడ్ రోమాంచితంగా ఉంటాయి. శీలావతిగా పూర్తి రా అండ్ రస్టిక్ లుక్‌లో అనుష్క ఆకట్టుకుంది. ఆమె ఇంత వరకూ ఈ తరహా పాత్రలో కనిపించలేదు. యాక్షన్ సన్నివేశాల్లోనూ అదరగొట్టింది. విద్యాసాగర్ పాటలు, నేపథ్య సంగీతం సినిమాకి బలాన్నిచ్చాయి. తూర్పు కనుమల అందాల్ని మనోజ్ తన కెమెరాతో చక్కగా ఒడిసిపట్టారు.






# హాస్యాన్ని పండిస్తూ సాగే ప్రేమ కథ

## కొత్త తరహాలో ...లిటిల్ హార్ట్స్

ఈటీవీ విన్ ప్రొడక్షన్ నుంచి వస్తున్న మొట్ట మొదటి థియేట్రికల్ సినిమా 'లిటిల్ హార్ట్స్'. '90స్ మిడిల్‌క్లాస్ బయోపిక్'తో యువతకు చేరువైన మౌళి తనూజ్ ఇందులో కథానాయకుడిగా నటించగా, ఆ చిత్రాన్ని తెరకెక్కించిన దర్శకుడు ఆదిత్య హసన్ దీనికి నిర్మాత కావడం విశేషం. అఖిల్ (మౌళి తనూజ్) చదువుల్లో అంతంత మాత్రమే. అందుకే ఎంసెట్‌లో ర్యాంక్ రాదు. పేమెంట్ సీట్‌తో ఏదో ఒక కాలేజీలో ఇంజినీరింగ్ చేరాలనుకుంటాడు. కానీ, తండ్రి గోపాలరావు (రాజీవ్ కనకాల) మాత్రం లాంగ్ టర్మ్ కోచింగ్‌కి పంపిస్తాడు. కాత్యాయని (శివానీ నాగారం)ది కూడా అదే కథే. ఆమె తల్లిదండ్రులిద్దరూ డాక్టర్లే. తమ కూతురిని కూడా డాక్టర్‌గా చూడాలనేది వాళ్ల లక్ష్యం. అందుకే కాత్యాయని కూడా ఇంటర్ తర్వాత లాంగ్‌టర్మ్ కోచింగ్‌లో చేరుతుంది. అక్కడే అఖిల్, కాత్యాయని పరిచయమవుతారు. ఆ పరిచయం ప్రేమకు దారితీస్తుంది. అఖిల్ తన మనసులో మాటని బయట పెడతాడు. అప్పుడు కాత్యాయని తనకు సంబంధించిన ఓ విషయాన్ని బయట పెడుతుంది. దాంతో ఈ జంట ప్రేమకథలో ఓ పెద్ద మలుపు తీసుకుంటుంది. స్కూల్ డేస్‌లోనూ... కాలేజీలోనూ మొగ్గ తొడిగిన ప్రేమకథలతో తరచూ సినిమాలు వస్తూనే ఉంటాయి. క్యాంపస్ స్టోరీలుగా, రొమాంటిక్ కామెడీ కథలుగా అవి తెలుగు ప్రేక్షకులకు సుపరిచితం. వాటికి భిన్నంగా కోచింగ్ సెంటర్ నేపథ్యంలో సాగే ప్రేమకథతో ఈ చిత్రం రూపొందింది. ట్రైలర్‌లో చెప్పినట్టే అంతగా చదువు అబ్బని ఓ అబ్బాయి, అమ్మాయి చుట్టూ తిరిగే కథ ఇది. చాలా సింపుల్‌గానే ఉంటుంది. కానీ, కావల్సినంత ఫన్‌ని పండిస్తుంది. యువతరం నేపథ్యంలో సాగే ఇలాంటి సరదా సరదా సినిమాలు ఈ మధ్య కాలంలో రాలేదు. హీరోకి ముందే ఓ ప్రేమకథ ఉన్నా... హీరోయిన్‌కి దగ్గరయ్యేందుకు అతను చేసే ప్రయత్నాలే ప్రధానంగా ప్రథమార్థం సాగుతుంది.

# కాంతారా-2లో రిషబ్ యాక్షన్ సన్నివేశాలు

కన్నడ నటుడు రిషబ్ శెట్టి ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'కాంతార చాప్టర్ 1' 2022లో వచ్చిన 'కాంతార'కు ప్రీక్వెల్‌గా ఇది సిద్ధమవుతోంది. రిషబ్ స్వీయ దర్శకత్వంలో ముస్తాబవుతోన్న ఈ సినిమా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా స్టంట్ కొరియోగ్రాఫర్ అర్జున్ రాజ్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఈ సినిమాలో యాక్షన్ సన్నివేశాలను రిషబ్ స్వయంగా చేశారని తెలిపారు. ఒక్క యాక్షన్ సన్నివేశంలో కూడా డూప్ ఉపయోగించలేదు. రిషబ్ రిస్క్ చేసి ఎన్నో స్టంట్స్ చేశారు. ఆయన కెరీర్‌లో ఇప్పటి వరకూ చేయని యాక్షన్ సన్నివేశాలను కూడా డూప్ లేకుండా చేశారు. కత్తి యుద్ధం, గుర్రపు స్వారీలతో పాటు- యుద్ధ కళగా ప్రాచుర్యం పొందిన కలరిపయట్టు-లోనూ శిక్షణ తీసుకున్నారు. నేను ఇప్పటి వరకూ చాలా మంది నటు-లతో వర్క్ చేశాగానీ రిషబ్‌లాంటి హీరోను చూడలేదు. 'నేను నా శాయశక్తులా ప్రయత్నిస్తాను అని అనడు.. నేను బ్రతికి ఉన్నంత వరకూ దీన్ని చేస్తాను' అని చెబుతాడు. ఆయన ఎంతో మందికి స్ఫూర్తి అంటూ స్టంట్ కొరియోగ్రాఫర్ అర్జున్ రాజ్ హీరో రిషబ్‌పై ప్రశంసలు కురిపించారు. కాంతార' రూ. 16 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కి, రూ. 400 కోట్లు వసూళ్లు చేయడం విశేషం.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685